ప్రో॥ యెనుముల చిరంజీవి
8985919087
8096949006
9133886993
YVR ఫామ్స్ నాటుకోళ్ళు & కౌజు పిట్టలు
హోల్‌సేల్ వ్యాపారం
అసిల్ నాటుకోడి పిల్లలు, కడక్‌నాథ్ గిన్నెకోడి, కౌజు పిట్టలు, టర్కి పిల్లలు అమ్మబడును.
యూనియన్ బ్యాంక్ ఎదురు, పొన్నపల్లి, చెరుకుపల్లి (మం), బాపట్ల జిల్లా.
కె.వి.పి. కాలనీ ఎదురు, లాల్‌పురం రోడ్, చుట్టుగుంట, గుంటూరు.
పవర్ గ్రిడ్ ప్రక్కన, మటన్ షాపుల దగ్గర, నున్న, విజయవాడ.
ఆర్డరుపై డోర్ డెలివరి సౌకర్యం కలదు.

ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక

లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్ రీజనల్ మేనేజర్, సెల్: 6304220819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
జె.మోహన్ జనరల్ మేనేజర్, సెల్: 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:269 శనివారం 22-11-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# సంజీవని ప్రాజెక్టు దేశానికే ఓ దిక్సూచి


2లో

- 2026 ఏప్రిల్ 1 నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీ అమల్లోకి వచ్చేలా కార్యాచరణ
- పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలతో ప్రజలకు ప్రయోజనం...త్వరగా అందుబాటులోకి తేవాలి
- వైద్య కళాశాలలు పూర్తయితే గ్రామీణ ప్రాంతాలకూ ఆధునిక వైద్యం
- వైద్యారోగ్యశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి, నవంబర్ 21(లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** మెడికల్ కాలేజీలను పీపీపీ పద్దతిన చేపడుతున్నా... పర్యవేక్షణ, అజమాయిషీ మాత్రం ప్రభుత్వం చేపడుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పేదలకు ఉచితంగా మెరుగైన సేవలు అందించేందుకు మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు. వైద్యారోగ్య శాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఈ సమీక్షలో భాగంగా మెడికల్ కాలేజీల నిర్మాణం, కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్శల్ హెల్త్ స్కీంపై అధికారులతో సమీక్షించారు. పీపీపీ కింద తొలి విడతలో చేపట్టనున్న ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణ ప్రక్రియ ముఖ్యమంత్రి ఆరా తీశారు. ప్రస్తుతం టెండర్ ప్రక్రియలో భాగంగా నాలుగు దశలు దాటామని..వచ్చే నెలాఖరు నాటికి టెండర్ ప్రక్రియను పూర్తి చేస్తామని అధికారులు వెల్లడించారు. మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి వచ్చేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పీపీపీ విధానంలో చేపడుతున్న వైద్య కళాశాలల ద్వారా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే అందే ఆధునిక వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాలకూ అందుతాయని సీఎం అన్నారు. ప్రజలకు, విద్యార్ధులకు అంతిమంగా మొత్తం సమాజానికి ఈ మెడికల్ కాలేజీలతో ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ఒక్కో మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 50 ఎకరాలు కేటాయించాం. ఈ 50 ఎకరాల్లో 25 ఎకరాలు మెడికల్ కాలేజీ, ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలి. మిగిలిన 25 ఎకరాల్లో నర్సింగ్, పారామెడికల్, డెంటల్ లాంటి ఆయుర్వేద, వెల్ నెస్ సెంటర్, యోగా కేంద్రాలు కూడా ఏర్పాటు చేసి ఇంటిగ్రేట్ చేయాలి. ఆస్పత్రుల్లో 70 శాతం మేర పడకలు పేదలకు ఉచితంగా కేటాయిస్తున్నాం. అలాగే వైద్య సేవలు కూడా ఉచితంగానే ఉన్నాయి. దేశవ్యాప్తంగా వివిధ మోడళ్లల్లో నిర్వహిస్తున్న ఆస్పత్రులు ఉన్నాయి. వాటిని అధ్యయనం చేయండి. రోగుల మెరుగైన, నాణ్యమైన సేవలు సులభంగా అందాలి. ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం ఈ వైద్య కళాశాలలు పనిచేసేలా చూడాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ చేస్తున్న ఆస్పత్రులకు రేటింగ్ ఇవ్వాలి. నీతి ఆయోగ్ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగానే ప్రమాణాలు, నిబంధనలు ఉండాలి". అని సీఎం చంద్రబాబు పేర్కోన్నారు.

**దేశానికే దిక్సూచి సంజీవని ప్రాజెక్టు**

కుప్పంలో పైలట్ గా అమలు చేస్తున్న డిజినెర్వ్ సెంటర్ సంజీవని ప్రాజెక్టు రాష్ట్రానికి ఓ గేమ్ చేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైద్యారోగ్య రంగంలో దేశం మొత్తానికి ఓ దిక్సూచిగా ఈ ప్రాజెక్టు నిలిచే అవకాశం ఉంటుందని అన్నారు. డిజిటల్ హెల్త్ రికార్డులను ద్వారా ప్రజారోగ్యాన్ని పర్యవేక్షిస్తామని అన్నారు. ప్రస్తుతం కుప్పంలో పైలట్ గా చేస్తున్న సంజీవని ద్వారా 3.38 లక్షల మందికి సంబంధించిన ఆరోగ్య వివరాలను సేకరించాలని సూచించారు. కుప్పంలో రిజిస్టర్ అయిన ప్రజలకు పరీక్షలు నిర్వహించి వ్యాధుల ప్రొఫైల్స్ ను సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పంలో ప్రజల ఆరోగ్య పరిస్థితి డిజిట్ హెల్త్ రికార్డులు సిద్ధం చేశామని తెలిపారు. 49 వేల మంది రోగులకు సంబంధించిన డేటాను సేకరించామని అధికారులు తెలిపారు. బ్లడ్ ప్రొఫైల్, అనీమియా, కార్డియాక్ ప్రొఫైల్, కిడ్నీ ప్రొఫైల్, లివర్ ప్రొఫైల్, డయాబెటీస్ లాంటి వాటిని గుర్తించి డేటా రూపొందించామని వివరించారు. 2026 జనవరి 1 తేదీ నుంచి చిత్తూరు జిల్లా మొత్తానికి ఈ సంజీవని ప్రాజెక్టును ప్రారంభించనున్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రానికి కూడా ఈ ప్రాజెక్టును విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సంజీవిని ప్రాజెక్టు సమర్ధంగా అమలుచేస్తే వైద్యారోగ్యంలో ప్రభుత్వం చేసే వ్యయం గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందని అన్నారు. టాటా- బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి పనిచేస్తున్న ఈ ప్రాజెక్టు దేశానికే ఆదర్శం కావాలని సీఎం ఆకాంక్షించారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రత్యేకంగా నేచురోపతి ఆస్పత్రితో పాటు యోగా కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## జీ 20 సదస్సుకు ప్రధాని మోదీ

**(న్యూఢిల్లీ నుండి లక్ష్యం ప్రధాన ప్రతినిధి)**

దక్షిణాఫ్రికా వేదికగా నేటి నుండి రెండు రోజులపాటు జరిగే జీ-20 సదస్సులో ప్రధాని మోదీ దక్షిణాఫ్రిక బయలుదేరి వెళ్లారు. శుక్రవారం ప్రధాని ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో జోహన్నెస్బర్గ్ చేరుకున్నారు. జీ 20 సదస్సులో పాల్గొనడంతో పాటుగా ప్రధాని నరేంద్ర మోదీ ఇండియా- బ్రెజిల్-దక్షిణాఫ్రికా (ఐబీఎస్ఏ) నేతల సమావేశంలో పాల్గొని అనేక మంది ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. వరుసగా నాలుగోసారి ఓ గ్లోబల్ సౌత్ దేశంలో జరుగుతున్న జీ-20 శిఖరాగ్ర సమావేశం ఇది. సదస్సులోని మూడు



సెషన్లలో ప్రధాని ప్రసంగించనున్నారు.

## మూడేళ్లల్లో 17 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం

- ప్రతీ మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు - ఉగాదికి 5 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు -ఇళ్ల లబ్ధిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి - గత ప్రభుత్వ కక్షసాధింపుతో నిలిచిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ బిల్లులు వచ్చేలా కేంద్రంతో సంప్రదించండి

2

## డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్


8లో

## గంగపుత్రుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మత్స్యకారులు-ఆక్వా ఫార్మర్లు దేశ ఆర్ధిక వ్యవస్థకు వెన్నెముక
- మత్స్య ఉత్పత్తి పెంపు... ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించుడమే ప్రభుత్వ లక్ష్యం
- స్థిరత్వం, సమతుల్యత, నాణ్యత...నీలి విప్లవం సాధించే మార్గం
- అంతర్జాతీయ పోటీకి ఆక్వా రంగాన్ని సిద్ధం చేసే ప్రణాళికలు
- మత్స్యకారులకు, ఆక్వా ఫార్మర్లకు ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు


2లో

**అమరావతి, నవంబర్ 21 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా గంగ పుత్రులందరికీ రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, గంగపుత్రుల జీవనోపాధి, వారి కుటుంబాల భద్రత కోసం కూటమి ప్రభుత్వం అచంచల కట్టుబాటుతో పనిచేస్తోందని తెలిపారు.సముద్రాలు, నదులు, చెరువులు

## ఎస్.హెచ్.జీ మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దండి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

- బ్యాంకు రుణాలు సకాలంలో అందే విధంగా చర్యలు చేపట్టాలి
- సెర్ప్ (గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ) పని తీరుపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమీక్షా సమావేశం


2లో

అమరావతి, నవంబర్ 21 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : స్వయం సహాయక సంఘాల సభ్యులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని, వారికి అవసరమైన బ్యాంకు రుణాలను సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం విజయవాడ సెర్ప్ కేంద్ర కార్యాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ ల ఏర్పాటుపై అధికారులతో మంత్రి చర్చించారు. రైతుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు వాసన్ సంస్థ ద్వారా అందిస్తున్న సేవలపై సమీక్షించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష మంది స్వయం సహాయక సంఘ సభ్యులను మహిళా వ్యవస్థాపకులుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం, కొత్త సంస్థల ఏర్పాటుపై అధికారులతో మంత్రి చర్చించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ. 578.08 కోట్లతో,39 వేల 371 మంది మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు వ్యాపార సేవా, పారిశ్రామిక సంస్థలను ఏర్పాటు చేయగా, మిగిలిన లక్ష్యాలను వచ్చే ఏడాది మార్చ్ లోగా సాధించాలని అధికారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దిశా నిర్దేశం చేశారు. బ్యాంకుల ద్వారా ఈ ఆర్థిక ఏడాదిలో ఇప్పటి వరకు రూ.16,846 కోట్ల రుణాలు ఇవ్వగా, మార్చి 2026 లోగా రూ. 32 వేల 322 కోట్ల రుణాలు స్వయం సహాయక సంఘాలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెర్ప్ ద్వారా 520 ఎఫ్పీవో (రైతు ఉత్పత్తిదారుల సంఘాలు)లు ఏర్పాటు చేయగా, హైఫర్ ఇంటర్నేషనల్, వాసన్, కాల్గుడి, బ్రెడ్స్ సంస్థల సహకారంతో రైతు ఉత్పత్తి సంస్థలు బలోపేతం చేసి, రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు అందించి,

## ఎన్డీయే ప్రభంజనం వెనుక మహిళా శక్తి...?!

- నితీష్ కుమార్ ని బీజేపీ అయిష్టంగానే సీఎం గా ఒప్పుకుందా..??
- గెలుపు ఎవరిది...? ప్రజలదా..?? పార్టీలదా..??

**(న్యూఢిల్లీ నుండి లక్ష్యం ప్రధాన ప్రతినిధి)**

బీహార్ ఎన్నికలలో ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిగా నితీష్ కుమార్ ను ఆయన భాగస్వామ్య పక్షాలు ప్రకటించక పోయినప్పటికీ, బీహార్ ప్రజలు ప్రకటించారు. బీజేపీ నితీష్ కుమార్ ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించటానికి ససేమిరా అన్నది. నితీష్ నాయకత్వంలో ఎన్నికలకు వెళు న్నాము అనటానికే చాలా ఆలోచించింది. మేనిఫెస్టో విడుదల చేసిన రోజు నితీష్ అట్టే ఉత్సాహంగా లేరు అని చాలామంది వ్యాఖ్యానించారు. ప్రధాని పాల్గొన్న బహిరంగ సభలకు నితీష్ హాజరు అవటానికి కూడా ఇష్టపడటం లేదు అని చెప్పి సంతృప్తి పడిన వారూ ఉన్నారు. నితీష్ కుమార్ ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా బీజేపీ, ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ప్రకటించకపోవటం వెనుక ఉన్న అనేక కారణాలతో పాటు, గత రెండు శాసనసభా ఎన్నికలలో నితీష్ బలం చాలా తక్కువ నమోదు అయింది. బీజేపీ తన స్వంత బలంతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని ఉన్నట్లయితే బీహార్ శాసనసభా ఎన్నికలలో నితీష్ కుమార్ నేతృత్వంలో పోటీ చేస్తున్నాము అని కూడా ప్రకటించేవారు కాదు. కానీ ఈ ఎన్నికలలో బీహార్ ప్రజలు మాత్రం నితీష్ కుమార్ కు


2లో

చిరస్మరణీయమైన విజయాన్ని అందించారు. బీహార్ లో ఎన్డీయే విజయానికి కారణం ఓట్ చోరీ అంటున్నాడు రాహుల్ గాంధీ. కొనుక్కునే అవకాశం వున్నప్పుడు దొంగతనం చేయటమెందుకు అంటున్నాడు రాజదీప్ సర్దేశాయ్. నిజమేకదా.? అప్పటికి బీహార్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకపోయినప్పటికీ, కొద్దిగా అటూ ఇటూగా ఎన్నికల షెడ్యూల్ ను బీహార్ లో అన్ని రాజకీయపార్టీలు ఊహించాయి, రాజకీయంగా వేడి రాజుకున్న తరుణంలో ముఖ్యమంత్రి రోజ్గార్ యోజన అంటూ ఎన్డీయే లో ప్రధానభాగస్వామి, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రకటించటమే కాకుండా అమలు చేశారు. ఆయన సదుద్దేశంతోనే చేసి ఉండవచ్చని గౌరవంగానే అనుకోవాలి.

## మరో ఎన్నికల హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

- సెలూన్లకు ఉచిత విద్యుత్ 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లకు పెంపు
- నాయి బ్రాహ్మణ సోదరులతో...మంత్రి నాదెండ్ల మాట మంతి

**అమరావతి, నవంబర్ 21 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** తెనాలి రైల్వే స్టేషన్ రోడ్ లోని సెలూన్లో మంత్రి నాదెండ్ల మనోహర్ నాయి బ్రాహ్మణ సోదరులతో ముచ్చటించారు. కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు ఇచ్చిన మరో హామీని నెరవేరుస్తుందన్నారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చి హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సెలూన్ షాపులకు 150


2లో

## కరువు రహిత రాష్ట్రమే సీఎం చంద్రబాబు లక్ష్యం నారా భువనేశ్వరి

- కృష్ణా జలాలు తెచ్చి కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారు
- కుప్పానికి పరిశ్రమల రాకతో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి
- ఉపాధి పొందడం కాదు..ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలి
- కుప్పం నియోజకవర్గం పర్యటనలో భువనేశ్వరి మూడవ రోజు పర్యటన

**కుప్పం నుండి లక్ష్యం ప్రతినిధి, నవంబర్ 21:** ఆంధ్రప్రదేశ్ ను కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. కృష్ణా జలాలు తీసుకొచ్చి కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారని అన్నారు. మహిళలకు ఆర్థిక భద్రత అవసరమని, స్వయం ఉపాధి ద్వారా వారికి మరింత ఆదాయం లభిస్తుందని అన్నారు. 3వ రోజు కుప్పం నియజకవర్గం పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో నారా భువనేశ్వరి పాల్గొన్నారు.

**మహిళల ఆర్థిక ప్రగతికి చేయూత**

నడింపల్లి గ్రామంలో పర్యటించిన నారా భువనేశ్వరి ముందుగా గంగమ్మ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. వారితో కలిసి కోలాటం ఆడారు. ఆపై వారిని ఉద్దేశించి మాట్లాడుతూ... మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతో చంద్రబాబు గారు డ్వాక్రా స్థాపించారు. నేడు డ్వాక్రా మహిళలు బ్యాంకుల నుంచి వేల కోట్ల రుణాలు తీసుకుని సకాలంలో చెల్లిస్తూ పారిశ్రామికవేత్తల స్థాయికి ఎదిగారు. మహిళలు తలుచుకుంటే ఏదైనా చేయగలరు. మన వల్ల ఏమీ కాదు అనే భావన నుంచి ముందు బయటకు రావాలి. ఎదురుదెబ్బలు తగులుతుంటాయి. వాటి నుంచి నేర్చుకుని మందుకు


2లో

నడవాలి. మహిళల్లో ప్రతిభను వెలికితీసి వారికి సరైన శిక్షణ ఇవ్వడం ద్వారా పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడంలో ఎలీప్ చేస్తున్న కృషి అభినందనీయం. రమాదేవి ఆమె టీం సభ్యులంతా ఎలీప్ ద్వారా అనేకమంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామివేత్తలుగా తీర్చిదిద్దారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కూడా మహిళల ఆర్థిక ప్రగతికి పాటుపడుతున్నాం. వారి స్వయం ఉపాధికి చేయూత అందిస్తున్నాం. టైలరింగ్, మగ్గం, చికెన్ కారీ వర్క్ లో శిక్షణ ఇస్తున్నాం. నడింపల్లిలో 198 మందికి పింఛను అందుతోంది. టిడ్కో కింద 62 గృహాలు, రూ.1.30 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించారు. తల్లికి వందనం పథకం కింద 155 మంది లబ్ధి పొందుతున్నారు. 147 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఆర్థిక సాయం అందింది.

**దేశంలో ఏపీ నెంబర్ వన్ గా నిలవాలి**

రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశారు. చంద్రబాబు గారి దూరదృష్టితో కుప్పానికి నీటి కష్టాలు తీరాయి. కుప్పంలో ప్రతి గ్రామం పచ్చగా ఉండాలన్నదే ఆయన కోరిక. ఇటీవల కుప్పానికి 7 పరిశ్రమలు వచ్చాయి.

# ఎస్.హెచ్.జీ మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దండి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

- రూ.16 వేల 846 కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు మంజూరు, తదితర అంశాలపై సమీక్షా సమావేశం
- హైఫర్ ఇంటర్నేషనల్, వాసన్, కాల్గుడి, బ్రెడ్స్ సంస్థల ద్వారా వంద రైతు ఉత్పత్తి సంస్థలు బలోపేతం చేసే అంశంపై చర్చ
- ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ ల ఏర్పాటుపై అధికారులతో సమీక్షించిన మంత్రి
- రైతుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు వాసన్ సంస్థ ద్వారా అందిస్తున్న సేవలపై చర్చ
- 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష మంది స్వయం సహాయక సంఘ సభ్యులను మహిళా వ్యవస్థాపకులుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం, కొత్త సంస్థల ఏర్పాటుపై సమీక్ష
- ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ. 578.08 కోట్లతో,39 వేల 371 మంది మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులను వ్యాపార సేవా, పారిశ్రామిక సంస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయం
- మిగిలిన లక్ష్యాలను వచ్చే ఏడాది మార్చిలోగా సాధించాలని అధికారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దిశా నిర్దేశం
- బ్యాంకుల ద్వారా ఈ ఆర్థిక ఏడాదిలో ఇప్పటి వరకు రూ.16,846 కోట్ల రుణాలు ఇవ్వగా, మార్చి 2026 లోగా రూ. 32 వేల 322 కోట్ల రుణాలు స్వయం సహాయక సంఘాలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- సమావేశంలో పాల్గొన్న సెర్ప్ సిఇఓ వాకాటి కరుణ, డిప్యూటీ సిఇఓ శ్రీరాములు నాయుడు, స్త్రీనిధి ఎండి హరిప్రసాద్ తదితర అధికారులు

(మొదటిపేజీ తరువాయి )

రైతులు పండించిన పంటలను, ఎఫ్పీఓ ద్వారా సేకరించి, పంటలను ప్రాసెస్ చేసి, బహిరంగ మార్కెట్ లో విక్రయించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆదాయం పెంచే విధంగా పని చేయాలని సూచించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఈ ఆర్థిక ఏడాదిలో 175 కోట్ల సామాజిక పెట్టుబడి నిధి రుణాలను స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాధి మెరుగుపరుచుటకై మంజూరు చేయడం జరిగిందని, సామాజిక పెట్టుబడి నిధి రుణాలు మంజూరు మరియు తిరిగి చెల్లింపు సహా అన్ని వివరాలను ఆన్లైన్ ద్వారా పారదర్శకంగా చేపట్టినందుకు గానూ అధికారులను మంత్రి అభినందించారు. స్వయం సహాయక సంఘ మహిళలను వ్యవస్థాపకులుగా తయారు చేయడానికై, ఐఐఎం విశాఖపట్నంను ఇన్క్యుబేషన్ సెంటర్ గా భారత ప్రభుత్వం గుర్తించిన నేపథ్యంలో, 150 మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు, శాఖా పరంగా అవసరమైన చర్యలను చేపట్టాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ, డిప్యూటి సీఈఓ శ్రీరాముల నాయుడు, స్త్రీనిధి ఎండీ హరిప్రసాద్ తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# గంగపుత్రుల సంక్షేమానికి

## కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటిపేజీ తరువాయి )

లాంటి ప్రకృతి సంపదలపై ఆధారపడి జీవనోపాధి సాగిస్తున్న లక్షలాది కుటుంబాల కోసం కూటమి ప్రభుత్వం సంపూర్ణ కట్టుబాటుతో పనిచేస్తోంది. మత్స్య ఉత్పత్తిని అభివృద్ధి చేయడమే కాక, ఈ రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు, మత్స్యకారుల ఆదాయాన్ని పెంపొందించేందుకు, ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. స్థిరత్వం, సమతుల్యత, నాణ్యత ఈ మూడు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టే చర్యల ద్వారానే నీలి విప్లవం నిజస్వరూపం దాల్చుతుంది. రాష్ట్రంలో ఆక్వా రంగం మరింత పురోగమించేలా, అంతర్జాతీయ స్థాయిలో పోటీ చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మత్స్యకారుల పట్ల ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం మాట నిలబెట్టుకుని, వేట నిషేధకాలంలో గత ప్రభుత్వం ఇచ్చిన రూ.10,000 భృతిని కూటమి ప్రభుత్వం రూ.20,000కు పెంచినట్లు తెలిపారు. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా ఈ మొత్తం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు మొత్తం రూ.259 కోట్ల ఆర్థిక లాభం కల్పించామని పేర్కొన్నారు. కేవలం వేట నిషేధ కాలంలో ఆర్థిక సాయం ఇవ్వడం మాత్రమే కాకుండా, వలసలు వెళ్లే మత్స్యకారులకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. దీర్ఘ తీరరేఖ కలిగిన రాష్ట్రం కావడంతో తీరం అభివృద్ధి ద్వారా మత్స్యకార కుటుంబాలకు స్థిరమైన ఆర్థిక భద్రత కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో మత్స్య పరిశ్రమ సమగ్ర అభివృద్ధే లక్ష్యమని, కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ఆక్వా రంగానికి ఊతమిచ్చే విధంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి గారు చెప్పారు. ఆక్వా రైతులకు విద్యుత్ టారిఫ్ తగ్గించి, రంగం అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తున్నామని వెల్లడించారు. తీవ్ర తుఫానులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో మత్స్యకారుల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం ముందస్తు చర్యలు, హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేసినట్లు తెలిపారు. మత్స్య సంపద ఉత్పత్తిలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను అగ్రస్థానంలో నిలబడటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఇందుకు అనుగుణంగా వ్యాపార అవకాశాల వృద్ధికి అన్ని చర్యలూ తీసుకుంటున్నామని, తీర ప్రాంత ప్రజలు తమ పరిధిలో వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యంపై శ్రద్ధవహించి, సామాజిక ఆర్థిక రంగాలలో ఉన్నతి సాధించాలని కోరారు. సముద్రమే జీవనోపాధిగా చేసుకున్న గంగపుత్రుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి అభివృద్ధి, భద్రత, ఆత్మగౌరవం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలు అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు.

# మూడేళ్లల్లో 17 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి )

### టిడ్కో, గృహనిర్మాణ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, నవంబర్ 21 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** ఇప్పటికే 3 లక్షలకుపైగా ఇళ్లను పూర్తి చేసి... సామూహిక గృహప్రవేశాలు చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు...రానున్న మూడేళ్లలోనూ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. రానున్న మూడేళ్ల కాలంలో 17 లక్షలకుపైగా ఇళ్లను నిర్మించేలా కార్యాచరణ చేపట్టాలని టిడ్కో, గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ప్రతి మూడు నెలలకోసారి లక్ష్యానికి అనుగుణంగా సామూహిక గృహప్రవేశాలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో టిడ్కో, గృహ నిర్మాణ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."హౌసింగ్ ఫర్ ఆల్ అంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఈ హామీని నెరవేర్చే ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 3 లక్షలకుపైగా ఇళ్లల్లో సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించాం. ఇది ఇక్కడితో ఆగకూడదు... మరింత వేగంగా వెళ్లాలి. ఇప్పటి నుంచే లక్ష్యాలు పెట్టుకుని హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమాన్ని 2029 జనవరి నాటికి పూర్తి చేయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుమారుగా 20 లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందులో ఇప్పటికే 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తై గృహప్రవేశాలు చేసుకున్నాం. ఇక మిగిలిన 17 లక్షల ఇళ్లు వచ్చే మూడేళ్లల్లో పూర్తి అవ్వాలి. ప్రతి మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం చేపట్టాలి. వచ్చే ఉగాది నాటికి 5 లక్షల ఇళ్ల సామూహిక గృహ ప్రవేశాలు జరగాలి. హౌసింగ్ ఫర్ ఆల్ అనే కార్యక్రమాన్ని ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి ఉద్యోగులు అందరూ బాధ్యతగా తీసుకోవాలి. త్వరలో టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, ఉద్యోగులందరితోనూ సమీక్ష చేస్తాను" అని ముఖ్యమంత్రి తెలిపారు.?

### ప్రజల తృప్తి చెందితేనే నాకు సంతృప్తి

"ప్రభుత్వం నెరవేర్చాల్సిన హామీ హౌసింగ్ ఫర్ ఆల్. ఈ కార్యక్రమం అమలులో ఎలాంటి పొరపాట్లు జరగకూడదు... జాప్యం చేయకూడదు. ప్రస్తుతం గుర్తించిన లబ్దిదారులే కాకుండా...ఇంకా అర్హులైన వారిని గుర్తించి లబ్దిదారుల జాబితాలో చేర్చేందుకు సర్వే చేస్తున్నాం. ఈ సర్వేను త్వరగా పూర్తి చేయాలి. అర్హులైన లబ్దిదారుల జాబితా సిద్ధం చేయాలి.. ఇలా రూపొందించిన జాబితాను గ్రామాల వారీగా ప్రదర్శించాలి. ప్రజలు తృప్తి చెందితేనే నాకు సంతృప్తి. గృహ నిర్మాణాల్లో భాగంగా ఎవరైనా స్థలం కావాలని అడిగితే స్థలం ఇవ్వండి. అలాగే తమకు స్థలాలు ఉన్నాయని లబ్దిదారులు చెబితే... వాళ్లకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతి అప్డేట్ ఆన్ లైన్లో ఉండేలా చూడాలి. ఇక ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించే విధంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టేలా చూడాలి. పీఎంఏవై 1.0 హౌసింగ్ స్కీములోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీవీటీజీ వంటి సామాజిక వర్గాలకు అదనంగా చెల్లిపులు జరుపుతున్నాం. ఇప్పుడు ముస్లిం మైనార్టీలకూ అదనంగా రూ. 50 వేలు చెల్లిస్తాం. దీని కోసం 18 వేల ముస్లిం మైనార్టీల లబ్దిదారులకు రూ.90 కోట్లు అవసరమవుతాయి. మనం ఆయా వర్గాలకు చేకూరుస్తోన్న అదనపు సాయాన్ని వారికి వివరించాలి" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### నరేగా తరహాలో...

"గత ప్రభుత్వ కక్ష సాధింపులో భాగంగా 2014-2019 మధ్య చేపట్టిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించిన కొందరు లబ్దిదారులకు బిల్లులు రాకుండా చేసింది. దీని వల్ల రూ.920 కోట్ల మేర బిల్లులు పెండింగులో పడ్డాయి. ఈ బిల్లులను మళ్లీ రప్పించేలా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపండి. ఆ బిల్లుల్ని గత ప్రభుత్వం ఏ విధంగా అడ్డుకుందో వివరించండి. 2014-19 మధ్య కాలంలో జరిగిన నరేగా పనులకు సంబంధించిన బిల్లులను గత ప్రభుత్వం ఇదే తరహాలో ఆపేసింది. అయితే ఆ బిల్లులను మళ్లీ స్ట్రీమ్ లైనులో పెట్టి బిల్లుల వచ్చేలా చేశాం. అదే తరహాలో ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించి పెండింగు బిల్లులను రప్పించేలా కృషి చేయండి" అని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో 2014-19 మధ్య 8 లక్షల గృహాలు, 2019-24 మధ్య 5.80 లక్షల ఇళ్లను నాటి ప్రభుత్వం నిర్మించినట్టు అధికారులు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కొలుసు పార్ధసారధి, టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంజీవని ప్రాజెక్టు దేశానికే ఓ దిక్సూచి

(మొదటిపేజీ తరువాయి )

### ప్రజారోగ్యంలో ప్రివెంటివ్, క్యురేటివ్ విధానం

రాష్ట్రప్రభుత్వం అమలు చేయనున్న యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్సు విధానాన్ని 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తేవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 12 లక్షల క్లెయిమ్ లు ఆస్పత్రుల నుంచి ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టుకు వస్తున్నాయని తద్వారా ఒక నెలకు రూ.330 కోట్ల వ్యయం చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో .. ఏ వ్యాధికి ఎంత వ్యయం చేస్తున్నామో విశ్లేషించాలని సిఎం సూచించారు. ప్రత్యేకించి ప్రజారోగ్యంలో ప్రివెంటివ్ , క్యురేటివ్ విధానం ద్వారా వైద్యారోగ్య రంగంపై ప్రభుత్వం చేస్తున్న వ్యయంతో పాటు ప్రజల వ్యక్తిగత వ్యయం కూడా తగ్గేలా చూడాలని స్పష్టం చేశారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా సేకరించిన డేటాను విశ్లేషించేందుకు ఓ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ముఖ్యమంత్రి వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షకు వీడియో కాన్ఫరెన్సు ద్వారా వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరయ్యారు. సమీక్ష లో వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు సౌరబ్ గౌర్, వీరపాండియన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయే ప్రభంజనం వెనుక

# మహిళా శక్తి...?!

(మొదటిపేజీ తరువాయి )

కానీ మొత్తం ఓటింగ్ శాతం సుమారుగా 66 నుండి 67 శాతంగా నమోదు అయినప్పుడు, మహిళా ఓటింగ్ శాతం 71 కి మించి అవటం చూస్తే మహిళలకు ఏది కావాలో నితీష్ కుమార్ బాగా అంచనా వేశారు అని అనుకోలేకపోతున్నారు. ఇలాంటి పథకాలు 19 సంవత్సరాల నుండి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న సుశాసనబాబు ఎప్పుడూ చేయలేదు. సరిగ్గా ఎన్నికల ముందు పదివేల రూపాయలు రమారమి కోటిమంది మహిళలకు వారి బ్యాంకు ఖాతాలలో జమచేయటం మహిళా ఓట్ల కోసమే అనే వారిని తప్పుపట్టలేము. 2019 ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు కూడా పసుపుకుంకుమ అంటూ మహిళా ఓట్ల కోసం ప్రయత్నం చేసినా ఫలించలేదు కదా అనే సందేహం సహజంగానే వస్తుంది. కానీ బీహార్ ఓటర్లకు, ఆంధ్రప్రదేశ్ ఓటర్లకు ఒక వ్యత్యాసమున్నది. రాష్ట్రం విడిపోయినప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవిన్యూ లోటుతో ఉన్నది. కానీ నవ్యాంధ్రలో సాపేక్షంగా ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు కానీ, ప్రజల దగ్గర వున్నాయి. అందుకని పదివేల కోసం ఓటు వెయ్యాలనుకోలేదు, బీహార్లో ఓటర్ల పరిస్థితి అలాలేదు. దేశంలో బీదరికం 14 శాతం వుంటే, బీహార్లో 23 శాతం ఉన్నది. అందుకని ఇప్పటికీ బీహార్లో పదివేలకు విలువ ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాల కంటే ఎక్కువ ఉన్నది. అందుకనే ఎన్డీయే కి ఆ స్థాయిలో విజయదుందుభి మ్రోగించింది "ముఖ్యమంత్రి రోజ్గార్ యోజన పథకం" అనే అనుమానం మాత్రం ఉన్నది. అలా అని ఎన్డీయే విజయాన్ని కాదనలేము. మహాఘట్బంధన్ వాగ్దానాలు కూడా తక్కువ స్థాయిలో లేవు, ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ అది కూడా బ్రతుకుదెరువు కోసమే వలసలు అధికంగా ఉన్న బీహార్లో ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం అనే వాగ్దానం ఓటర్లను ఆకర్షించలేదుఅంటే అది వారి దృష్టిలో నమ్మలేని నిజంగా మిగిలిపోయింది అనే చెప్పాలి. ప్రతిపక్షాలు వాగ్దానాలు మాత్రమే చెయ్యగలరు. అధికారపక్షం వారు అనుకున్నది చేసి చూపించగలరు. ప్రజల సొమ్ముతో ఓటర్లను ఆకర్షించ గలుగుతారు. ఇలాంటివి భారతదేశంలోనే సాధ్యం. బీహార్ ఎన్నికలలో ఎన్డీయే కు దక్కిన విజయం బీజేపీ అధిష్ఠానికి ఎంతటి సంతోషం కలిగించినా బీహార్ బీజేపీ నేతలలో కొంతమందికి నిరాశను కలిగించి ఉంటుంది. ప్రస్తుత శాసనసభలో నితీష్ కుమార్ కు ఉన్న బలం దగ్గరే ఈ ఎన్నికల ఫలితం ఆగిపోయి ఉంటే బీహార్ బీజేపీ నేతలకు ఒక అవకాశం ఉండేది. ఆశావహులు ఎంతో కొంత నిరాశ చెంది ఉంటారు. ఎన్నికల ఫలితాలు గమనిస్తే, ఆర్జేడి ఓటు బ్యాంకు తగ్గకుండానే సీట్లు తగ్గిపోయాయి. కాంగ్రెస్ పోటీ చేసిన అరవై ఒకటి సంఖ్యలో ఆరు మిగిలింది, ఒకటి పోయింది. పోయింది చిన్న అంకే కానీ శాసనసభలో బలం మాత్రం ఘోరంగా పడి పోయింది. కాంగ్రెస్ కు కనుచూపుమేరలో విజయావకాశాలు కనిపించే పరిస్థితి లేదు. ఆర్జేడి ఇప్పటివరకూ కాపాడుకుంటూ వచ్చిన ఓటుబ్యాంకును ఇకముందు ఎంతవరకు కాపాడుకోగలదో చూడాలి. ఈ ఎన్నికలలో, ఏడు పదులు దాటిన ఇద్దరు నాయకులు, యువశక్తిని ఎదుర్కొంటూ విజయం సాధించటాన్ని అభినందించి తీరవలసిందే. నితీష్ కంటే ప్రధాని ఎక్కువ కష్టపడ్డారు అనిపిస్తుంది. ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకోవటంలో బీజేపీకి కలిసొచ్చే అంశం ఒకటి వుంటుంది. హామీలు ఇచ్చేది ఎన్డీయే అయినప్పటికీ వాటిని నెరవేర్చే బాధ్యత మాత్రం ప్రాంతీయ పార్టీలదే. వాటికి నిధులు సమకూర్చుకోవలసిన బాధ్యత ఆయా రాష్ట్రాలలో ప్రభుత్వంలో వుండే పార్టీలదే. రాష్ట్రప్రభుత్వాలు చేసే సంక్షేమానికి కేంద్రం బడ్జెట్ కేటాయించదు. రాష్ట్రప్రభుత్వాలే వారానికి ఒకసారి తల తాకట్టు పెట్టి అప్పుచేసి అయినా వారి హామీలు వారే అమలు చేయాలి. ఒక వేళ నిధుల కొరతతో సంక్షేమ పథకాలు అమలు చేయకపోతే వైఫల్య భారాన్ని కూడా వారే భరించాలి. ఎవరి హెయిర్ కట్ వారు చేసుకోలేరు అన్నట్లు దేశంలో అనేక పార్టీలను గెలిపించగలను అంటూ ఎన్నికల వ్యూహాలను రచించిన ప్రశాంత్ కిషోర్ తన స్వంత పార్టీలో ఒక్క శాసనసభ్యుడిని కూడా గెలిపించుకోలేకపోవటం గమనించిన వారికి వ్యూహకర్తల వ్యూహాలు ఎలా ఉంటాయో తెలిసిపోతుంది. ఎన్డీయే కి ఇంతటి భారీ విజయం దక్కుతుంది అని ఏ సర్వే సంస్థా చెప్పలేదు. వీటన్నిటి మధ్యా విజయోత్సాహంలో ప్రధాని చేసిన ఒక వ్యాఖ్యానం తో ఏకీభవించటం కష్టం. బెయిల్ మీద తిరుగుతున్న వారు, గద్దెనెక్కాలనుకుంటున్నారు అని ప్రధాని అన్నారు. బెయిల్ మీద వున్నవారు ముఖ్యమంత్రి అవకూడదు అంటే జగన్మోహన్ రెడ్డి తో సహా దేశం మొత్తం మీద చాలామంది అనర్హులు అవుతారు. ఇకపోతే చిరాగ్ పాశ్వాన్ విషయానికొస్తే ఆయన నిలదొక్కుకుంటున్నట్లే కనిపిస్తుంది. వీటన్నిటి మధ్య ఎన్డీయే ప్రభంజనంలో కాంగ్రెస్ మరియు వామపక్షపార్టీలు నిలదొక్కుకోలేకపోయినా, ముస్లిం ఓటింగ్ ఎక్కువ ఉన్న దగ్గర ఎంఐఎం గెలవటం మాత్రం ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఏది ఎలా వున్నా బీహార్ గెలుపు నితీష్ కుమార్ "ముఖ్యమంత్రి రోజ్గార్ యోజన" వలన వచ్చిందా, ప్రధానమంత్రి శ్రమదానం వలన వచ్చిందా అంటే తేల్చటం మాత్రం కష్టం...!

# కరువు రహిత రాష్ట్రమే

## సీఎం చంద్రబాబు లక్ష్యం నారా భువనేశ్వరి








కుప్పం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి.. నారా భువనేశ్వరి.. శుక్రవారం ఆర్టీసీ బస్సులో ప్రయాణి0చి మహిళా ప్రయానణికులతో ముచ్చటించారు.

(మొదటిపేజీ తరువాయి )

త్వరలో మరో 8 సంస్థలు రాబోతున్నాయి. గత ఐదేళ్లలో ప్రజలు భయం గుప్పిట్లో బ్రతికారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ లభించింది. గంజాయిపై ఉక్కుపాదం మోపారు. మహిళల రక్షణ కల్పించడంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. మేము ఎంత చేసినా కుప్పం ప్రజల రుణం తీర్చుకోలేము. నేను నిజం గెలవాలి యాత్ర చేసినప్పుడు టీడీపీ కార్యకర్తలు, కుప్పం ప్రజల ఎంతో సహకరించారు. అలాగే...2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు గారి తరపున నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడు మీరు నాపై చూపిన అభిమానాన్ని మర్చిపోలేను.

### కృష్ణమ్మకు జలహారతి

తుమ్మిసి పెద్ద చెరువు దగ్గర జల హారతి కార్యక్రమంలో I భువనేశ్వరి పాల్గొన్నారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అంతకుముందు శాంతిపురం నుంచి తుమ్మిసి వరకూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. మహిళా ప్రయాణికులతో ముచ్చటించారు. భువనేశ్వరి ఆర్టీసీ బస్సు ఎక్కగానే ఆధార్ తప్పనిసరి అని మహిళా కండెక్టర్ చెప్పింది. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్నావని మహిళా

## మరో ఎన్నికల హామీని నిలబెట్టుకున్న

# కూటమి ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి )

నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించే విధంగా రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని గుర్తు చేశారు.ఈ పథకం ద్వారా నిరుపేద, మధ్య తరగతి నాయి బ్రాహ్మణులకు మేలు జరుగుతుందన్నారు. తొలిసారిగా రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం అమల్లోకి వస్తుందని చెప్పారు. తెనాలి మున్సిపల్ పరిధిలో 150 షాపులు, తెనాలి మండలంలో 31 షాపులకు కొల్లిపర మండలంలో 29 షాపులకు పథకం వర్తిస్తుందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా కేటగిరీ-%××% సర్వీస్ కింద 40,808 సెలూన్ షాపులు గుర్తింపు పొందాయన్నారు.నాయీ బ్రాహ్మణులకు అందించే ఉచిత విద్యుత్ వల్ల ప్రభుత్వంపై ఏటా రూ.100.20 కోట్లు భారం పడుతోందన్నారు. ఈ షాపులవారు 200 యూనిట్లకు పైబడి విద్యుత్ కాల్చితే అప్పుడు వీళ్ళు మొత్తం బిల్లు చెల్లించాల్సిందే. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కురగంటి రఘు రామయ్య పాల్గొన్నారు..



# 2026 ఏప్రిల్ 1 న ప్రధాన మంత్రి అవార్డు జిల్లా కు రావాలి

## : జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్.







**బాపట్ల,నవంబర్ 21(లక్ష్యం న్యూస్)**
జిల్లా లో కేంద్ర ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అములు చేసి జిల్లా కు ప్రధానమంత్రి అవార్డు వచ్చేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.గురువారం రాత్రి జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు హాల్ నందు 2026 సం, ప్రధానమంత్రి అవార్డుల కు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో కేంద్ర ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అములు చేసి జిల్లా కు ప్రధానమంత్రి అవార్డు వచ్చేలా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. 2026 ఏప్రిల్ 1 ప్రధానమంత్రి అవార్డు అందజేయడం జరుగుతుందని.దేశంలో 747 జిల్లాల కలెక్టర్లు ప్రధాన మంత్రి అవార్డుకు దరఖాస్తులు చేస్తారని తెలిపారు.అందులో భాగంగాప్రధానమంత్రి అవార్డుకు జిల్లా నుండి దరఖాస్తు చేయడం జరుగుతుందని తెలిపారు.హార్ ఘర్ జల్ యోజన,ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ)ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్),మిషన్ ఇంద్రధనుష్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (%ూవీ-జీూ),%ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (%ూవీఖ్)ూవీ% స్వనిధి కిసాన్ క్రెడిట్ కార్డ్ కెమ్ (రైతులు)ప్రధాన మంత్రి మాతృ అందన యోజన.%ూవీ%-విశ్వకర్మ,ప్రధాన మంత్రి పోషణ యోజన,%ూవీ% ముద్రా యోజన, 11 పథకాలు జిల్లాలో సంతృప్త విధానాన్ని ఊహించే మిశ్రమ పథకాలు జిల్లా లో పూర్తి స్థాయి లో అములు జరిగేలా సంబందిత శాఖాధికారులు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి యం %ఠ% హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ,సి పి ఓ.ఏ ఎస్ రాజు, పి డి లు, ఐ సి డి ఎస్,గృహ నిర్మాణ సంస్థ రాధమాదవి,వెంకటేశ్వర రావు, గ్రామ వార్డుల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం

## - ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి



**బాపట్ల నవంబర్ 21(లక్ష్యం న్యూస్)**
రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు ముందుకు వెళ్తున్నామని సభ్యుడు పులిపాటి అమ్మయ్య అన్నారు.ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాపట్ల గుంటూరు రహదారిలోని బిడ్జి వద్ద రోడ్డు ప్రమాదాలకు గురి కావొద్దు అంటూ హెచ్చరిక బోర్డును శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ బాపట్ల పరిసర ప్రాంతాలలో రోజురోజుకు ప్రమాదాలు అధికమవుతున్నయని వాటిని నివారించేందుకు మా ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో ప్రమాదాలను నివారించేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గుంటూరు - బాపట్ల రహదారిలో మా సభ్యులు పులిపాటి అమ్మయ్య ఆర్థిక సహాయంతో హెచ్చరిక బొర్డును ఏర్పాటు చేశామని, బాపట్ల - కర్లపాలెం రహదారి, సూర్యలంక బాపట్ల రహదారి, బాపట్ల - చీరాల రహదారిలో మరిన్ని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు విశేష కృషి చేస్తున్నారని వారికి చేదోడుగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ మరింత కృషిచేసి ప్రమాదాలను నియంత్రణ చేసి ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, షేక్ సుభాని, బీమా కోటేశ్వరరావు, ఏసోబు, తన్నీరు గోపి, బండ్రెడ్డి అంకమ్మరావు, పెద్దమల్లు శ్రీకాంత్, నరాలశెట్టి సుబ్బారావు, బోట్టు కృష్ణ, యాసం రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీల పెనుబారాన్ని విరమించుకోవాలి



**గుంటూరు నవంబర్ 21 (లక్ష్యం న్యూస్ )**

విద్యుత్ ఛార్జీల పెంపుతో రాష్ట్రవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎన్నో మార్లు ఛార్జీలు పెంచి ప్రజలపై భారీ భారం మోపిన ప్రభుత్వాలు, ఇప్పుడు సర్దుబాటు ఛార్జీలు, అదనపు భారం, ట్రూ అప్ పేర్లతో మళ్లీ దోపిడీ చేస్తున్నాయన్నారు.వైసీపీ ప్రభుత్వ హాయంలో ఎన్నికల ముందు "కరెంట్ చార్జీలు పెంచితే మీటర్లు పగలగొట్టండి" అన్న లోకేష్ మాటలను గుర్తుచేస్తూ, "ఇప్పుడు ఆ హామీలు ఎక్కడికి పోయాయి? చంద్రబాబు%-%లోకేష్ ఇచ్చిన మాటలు నీటి మూటలయ్యాయి" అని ఆయన విమర్శించారు. మేము వస్తే ఛార్జీలు తగ్గిస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పుడు మరో రూ.15,450 కోట్ల భారం ప్రజలపై మోపడం వెన్నుపోటు తప్ప మరేమీ కాదన్నారు.ఈ చర్యలన్నీ ప్రజలను అగౌరవపరచే విధంగా ఉన్నాయని, ఎన్డీఏ ప్రభుత్వం విద్యుత్ విధానాల్లో పూర్తిగా వంచనకు దిగిందని జంగాల అజయ్‌కుమార్ ధ్వజమెత్తారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా సిపిఐగా పోరాటాన్ని ప్రారంభిస్తున్నామని, రాబోయే రోజుల్లో లెఫ్ట్ పార్టీలు మరియు ఇతర ప్రజాస్వామ్య పార్టీలు కలిసి రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిరోడ్డు మీద నిలదీసే ఉద్యమానికి సిద్ధమవుతామని జంగాల హెచ్చరించారు.

# కపిలేశ్వరపురం లో పర్యటించిన కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

పమిడిముక్కల నవంబర్ 21 లక్ష్యం న్యూస్
పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం గ్రామంలో రైతు సేవ కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడి పలు సమస్యలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతు సేవ కేంద్రం వద్ద గోనె సంచులు నాణ్యతను పరిశీలించిన జిల్లా కలెక్టర్అనంతరం చోరగుడి గ్రామంలో నూతనంగా వేస్తున్న రోడ్డును పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





# కోడూరు మండలంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

## వైఎస్ఆర్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న-మాజీ ఎమ్మెల్యే సింహాద్రి



**అవనిగడ్డ నవంబర్ 21 లక్ష్యం న్యూస్**
కోడూరు మండలం, కోడూరు గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారు, మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు, ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 17 మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పీపీపీ అనే విధానం తీసుకొచ్చి పేద విద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేస్తుందని, ఈ విధానం వలన 60-65 సంవత్సరాల వరకు ఈ మెడికల్ కాలేజీలు ప్రైవేటు విధానంలోనే ఉంటాయని, కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, అందులో భాగంగా ఈ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని, అన్నారు ఈ కార్యక్రమంలో కోడూరు జడ్పీటీసీ యాదవరెడ్డి సత్యనారాయణ, వైఎస్ఆర్సీపీ కోడూరు మండలం పార్టీ అధ్యక్షులు పరిశే మాధవరావు, వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న ప్రసాద్, వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చింతలపూడి బాల భాస్కరరావు(బాలు), వైసిపి రైతు విభాగం నాయకులు కొండవీటి నారాయణ రావు, ఎంపీటీసీ బడే గంగాధరరావు, వైసీపీ కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం బసవయ్య, వార్డు మెంబర్లు మెండు అర్జునరావు, బట్టి వేణు, వైసీపీ నాయకులు, వెర్రి శ్రీనివాసరావు, కటకం కుటుంబరావు, మలిశెట్టి వెంకటేశ్వరరావు, బావిశెట్టి పులేంద్రరావు, బడే సూర్యనారాయణ, దాసరి యేసు, తన్నీరు కృష్ణారావు, బండె నాగరాజు, చిలకలపూడి ధర్మారావు, చిలకలపూడి బాలక్రిష్ణ, ఈఉినేని సత్యనారాయణ, చెబోయిన వెంకట కృష్ణారావు, దేవనబోయిన ప్రసాద్, పోతుల నరేష్, మలే నరేష్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు స్థానిక గ్రామస్తులంతా ఈ కూటమి ప్రభుత్వ పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ స్వచ్ఛందంగా ఈ కోటి సంతకాల సేకరణలో పాల్గొన్నారు



# సత్యసాయి సేవా సమితి తరుపున నాగలక్ష్మి 100మందికి దుప్పట్లు పంపిణి



**నందిగామ పట్టణం నవంబర్ 21 లక్ష్యం న్యూస్**
పరిపూర్ణ మహావతార భగవాన్ సత్య సాయి బాబా వారి 100వ జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో మన్నెం నాగలక్ష్మి సౌజన్యంతో 100 మంది పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో కమీషనర్ జి. లోవరాజు మరియు సత్యసాయి సేవా సమితి సభ్యులతో కలసి పాల్గొన్న నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి

# నూతనంగా వచ్చిన

## ఎస్ ఐ 2 మర్యాద పూర్వకంగా కలసిన ప్రిన్సిపాల్ రమేష్




**నందిగామ నవంబర్ 21 లక్ష్యం న్యూస్**
చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ పవారి ,నందిగామ పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఎస్సై 2 గా బాధ్యతలు స్వీకరించిన మోహన్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ పవారిగతంలో వెస్ట్ గోదావరి జిల్లాలో పలు ప్రాంతాల్లో ఎస్సైగా పనిచేసిన ఎస్సై మోహన్ రావు.

# జన సైనికుడి కుటుంబానికి అండగా నిలిచిన విన్నకోట సురేష్



**బాపట్ల నవంబర్ 21(లక్ష్యం న్యూస్)**
క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన బాపట్ల నియోజకవర్గ కొండుబొట్లు వారిపాలెం గ్రామానికి చెందిన జనసైనికుడు కూనపురెడ్డి ఉమామహేశ్వరరావు జీవితంలో చివరి కోరికగా జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలవాలని ఆశపడ్డారు. అయితే ఆ కోరిక నెరవేరకుండానే ఆయన మరణించడం జరిగింది.ఉమామహేశ్వరరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు విన్నకోట సురేష్, వారి కుమారుడి చదువు బాధ్యతను తీసుకున్నారు. అలాగే నల్లమోతు వారి పాలెం గ్రామానికి చెందిన జనసేన నాయకులు గరిగంటి సుధీర్, గ్రామ పార్టీ అధ్యక్షులు గరిగంటి శ్రీనివాసరావు, సాయంతో కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ జనసేన మండల అధ్యక్షుడు దాసరి ఏసుబాబు, కర్లపాలెం మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, నల్లమోతు వారి పాలెం జనసైనికులు తాంత్ర రాధాకృష్ణ, సాయిన రాంబాబు, గుర్రాల వెంకట రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, వీధి కుక్కల బెడదను నియంత్రించండి



**గుంటూరు నవంబర్ 21 (లక్ష్యం న్యూస్ )**
గుంటూరు నగరంలో ప్రజలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ నగర కార్యదర్శి అరుణ్ కుమార్ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గంజాయి విక్రయం, వినియోగం భారీగా పెరగడంతో యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని పేర్కొన్నారు. శుద్ధపల్లి డొంక, మిర్చి యార్డు, స్వర్ణభారతి నగర్, కెవిపి కాలనీ, బాలాజీ నగర్, ఆంధ్ర ముస్లిం కాలేజ్ పరిసరాలు, రెడ్డి కాలేజ్ ప్రాంతం, పొన్నూరు రోడ్ ప్రాంతాలు సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు గంజాయికేంద్రాలుగామారుతున్నాయని ఆయన అన్నారు.అదేవిధంగా నగరంలో ప్రతీ వీధిలో 10-20 వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజల్లో భయాందోళనలు పెంచుతున్నాయని, కుక్క కాట్ల కేసులు పెరుగుతున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వీధి కుక్కల నియంత్రణ, సంరక్షణ కేంద్రాల ఏర్పాటు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

# ఈవీఎం యంత్రాలు భద్రంగా ఉన్నాయి

## :కలెక్టర్ వినోద్ కుమార్.




**బాపట్ల నవంబర్ 21(లక్ష్యం న్యూస్)**
ఈవీఎం యంత్రాలు భద్రంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ఈవీఎం గోదాములను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల అనుసరించి ఈవీఎం గోదాముల భద్రతను ఆయన పరిశీలించారు. సీసీ కెమెరాలు పని తీరుపై ఆరా తీశారు. పోలీసుల భద్రతను పరిశీలించారు. ఏలాంటి సమస్యలు రాకుండా భద్రత చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఆయన వెంట బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, తహసిల్దార్ సలీమా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు ఉన్నారు.

# బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పని చేస్తాం

## .పెడన శాసనసభ్యులు, కాగిత కృష్ణ ప్రసాద్

**పెడన నవంబర్ 21 లక్ష్యం న్యూస్**

నూతనంగా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ కు రాష్ట్ర డైరెక్టర్ గా నియమింపబడిన పి. వి. ఫణి కుమార్ పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ను శుక్రవారం పెడన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెడన బ్రాహ్మణ సంఘం నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి బ్రాహ్మణుల సమస్యలు తదితర విషయాలపై చర్చించి, బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా అమలు చేసే పథకాల వివరాలు తెలియచేసే కరపత్రాలనుపి. వి. ఫణి కుమార్ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కు అందజేసి, శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ను వేద పండితుల ఆశీర్వచనంతో పి. వి. ఫణి కుమార్ ఘనంగా సత్కరించారు..... ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పెడన శాసనసభ్యులు, కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.....చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం అర్చకుల జీతాలు పెంచి, ప్రతి ఎండోమెంట్ దేవాలయ కమిటీలలో అర్చకుల తో పాటు ఒక బ్రాహ్మణుడికి సముచిత స్థానం కల్పించడం జరిగింది అన్నారు. పెడన నియోజకవర్గం లో బ్రాహ్మణులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాము అన్నారు. బ్రాహ్మణులకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్యను వెంటనే తమ



దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యల పరిష్కారానికి వెంటనే కృషి చేస్తానని తెలిపారు.

**బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ.........**

పెడన నియోజకవర్గం లో బ్రాహ్మణుల సమస్యలను శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ దృష్టికి పెడన బ్రాహ్మణ సంఘం నాయకులతో తీసుకువెళ్లడం జరిగిందని, ఆ సమస్యలను శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అన్నారు.గత వైసిపి ప్రభుత్వం బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, అందువల్ల గత వైసిపి పాలనలో నిరుపేద బ్రాహ్మణులు ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడ్డారని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లినామని, మరలా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ కు నిధులు కేటాయించేలా కృషిచేసి, నిరుపేద బ్రాహ్మణులను ఆదుకోవాలని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లాలని కోరాము అన్నారు.బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క బ్రాహ్మణు లు సభ్యత్వం తీసుకుని, క్రెడిట్ సొసైటీ ద్వారా అరుంధతి సూక్ష్మ రుణ పథకం, వశిష్ట సూక్ష్మ రుణ పథకం, అర్చక మిత్ర పథకం, పురోహిత మిత్ర పథకం, బ్రాహ్మణ ఎంప్లాయిస్ కు పర్సనల్ లోన్స్, మార్ట్ గేజ్ లోన్స్, ఉన్నత విద్యా రుణాలు ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పి. వి. ఫణికుమార్ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ద్వారా బ్రాహ్మణ సంఘ నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెడన బ్రాహ్మణ సంఘం నాయకులు, మల్లంపల్లి శ్రీనివాస్, సింగరాజు బాలసుబ్రమణ్యం, మల్లంపల్లి కుమార్, రామన్, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్, చోడవరపు లక్ష్మీ ప్రసన్న, మోపర్తి సుబ్రమణ్యం, వేమూరి నాగసాయి, మచిలీపట్నం వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, చోడవరపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలి.

**చల్లపల్లి నవంబర్ 21 లక్ష్యం న్యూస్**

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన వారు పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలని కృష్ణా జిల్లా బిజెపి అధ్యక్షులు తాతినేని శ్రీరామ్ అన్నారు. చల్లపల్లిలో గల విజయవాడ రోడ్డులోని దివి తాలూకా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశ మందిరంలో శుక్రవారం మధ్యాహ్నం చల్లపల్లి, ఘంటసాల మండలాల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుల ఎన్నికకు తాతినేని శ్రీరామ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తుంగల మురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో చల్లపల్లి మండల బిజెపి అధ్యక్షునిగా విశ్వ హిందూ పరిషత్ చల్లపల్లి మండల ప్రకండ అధ్యక్షులు అడపా రవి, ఘంటసాల మండల పార్టీ అధ్యక్షుడిగా తాళ్లూరి హరి ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అడపా రవి, హరి ప్రసాద్ లకు శ్రీరామ్ నియామక పత్రాలను అందజేశారు. నూతనంగా ఎన్నికైన వారిని శ్రీరామ్ తో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా



సన్మానించారు.ఈ సందర్భంగా తాతినేని శ్రీరామ్ మాట్లాడుతూ, పార్టీని మరింత బలోపేతం చేయడానికి నూతన అధ్యక్షులు కృషి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ తీసుకువెళ్లి ప్రజలకు చేరవేయడం ద్వారా బిజెపి బలోపేతానికి దోహద పడుతుందన్నారు.కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ కన్వీనర్ నందూరి రాజేంద్రనాథ్, వేములపల్లి శ్రీహరి, మోపిదేవి మండల అధ్యక్షులు సనకా ప్రశాంత్, మొవ్వ మార్కెట్ కమిటీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, చల్లపల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షులు పిండి రేవతి, ఘంటసాల మండల మాజీ అధ్యక్షులు శివ, మంచిగంటి కిరణ్ లతో పాటు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సఫాయి కర్మచారి వృత్తి దారులకు సబ్సిడీ పై మురుగు శుద్ధి వాహనాలు

**- ప్రతి వాహనం పై 14 లక్షల రూపాయల సబ్సిడీ**
**- మిగిలిన రూ.17.5 లక్షలు ఋణం గా పొందే అవకాశం**
**- ఉమ్మడి కృష్ణా జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘం లిమిటెడ్ కార్యనిర్వాహక సంచాలకులు షేక్ షాహిద్ బాబు**

**మచిలీపట్నం నవంబర్ 21 లక్ష్యం న్యూస్**

%చీూఖజుణజ% పథకం ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాల మంజూరుకు ఉమ్మడి కృష్ణా(కృష్ణా %డ% ఎన్టీఆర్) జిల్లాలోని సఫాయి కర్మచారి వృత్తిలో ఉన్న నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి కృష్ణా జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘం లిమిటెడ్, మచిలీపట్నం కార్యనిర్వాహక సంచాలకులు షేక్ షాహిద్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి వాహన వ్యయం 31,67,326/- రూపాయలు అని, ఇందులో 14,16,831.50 రూపాయల సబ్సిడీ లభిస్తుందని చెప్పారు. మిగిలిన 17,50,494.50 రూపాయల మొత్తాన్ని %చీూఖఖీణజ% ఋణం గా పొందవచ్చని తెలిపారు.%చీూఖఖీణజ% పథకం కింద 29-11-2023న ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులముల ఆర్థిక సహకార సంఘం వైస్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఉమ్మడి కృష్ణా జిల్లాకు మంజూరు చేసిన 3000 లీటర్ల సామర్థ్యం గల సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలు తిరిగి కేటాయింపు కోసం అందుబాటులో ఉన్నాయని చెప్పారు.గతంలో లబ్ధిదారులుగా ఎంపికై, ఋణాన్ని చెల్లించడంలో విఫలమైన వారి వాహనాలను పథకం షరతుల మేరకు కొత్త అర్హులైన అభ్యర్థులకు మళ్లీ మంజూరు చేస్తామన్నారు.ఆసక్తి, అనుభవం, క్రింది అర్హతలు కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు 30-11-2025 లోపు, నేరుగా కృష్ణా జిల్లా ఎస్. సి .కార్పొరేషన్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

అర్హతలు

1. 5 మంది కలిసి ఒక గ్రూపుగా ఏర్పడవలెను.
2. గ్రూపులోని ప్రతి సభ్యుడు సఫాయి కర్మచారి వృత్తి దారు అయి ఉండాలి.
3. గ్రూపులో కనీసం ఒకరికి హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.
4. వాహనం విలువలో సబ్సిడీని మినహాయించి మిగిలిన ఋణాన్ని 72 నెలసరి వాయిదాలలో ఈ కార్యాలయానికి క్రమం తప్పకుండా చెల్లించవలెను. ఒక్కో వాయిదా రూ. 33,064/- గా నిర్ణయించబడింది.

ఇతర వివరాలకు 9652057244 నంబర్ ను సంప్రదించాలని చెప్పారు.

# డిసెంబరు నుండి నాయి బ్రాహ్మణలకు ఉచిత విద్యుత్తు పథకం అమలు

**తెనాలి నవంబరు21(లక్ష్యంన్యూస్)**

స్థానిక రైల్వే స్టేషన్ రోడ్ లోని పలు సెలూన్లో మంత్రి నాదెండ్ల మనోహర్ నాయి బ్రాహ్మణ సోదరులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చి హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సెలూన్ షాపులకు 150 నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించే విధంగా రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని గుర్తు చేశారు.ఈ పథకం ద్వారా నిరుపేద, మధ్య తరగతి నాయి బ్రాహ్మణులకు మేలు జరుగుతుందని హర్షాన్ని వ్యక్తం చేశారు, తొలిసారిగా తెనాలిలో ఈ పథకం అమల్లోకి వస్తుందని చెప్పారు.తెనాలి మున్సిపల్ పరిధిలో 150 యొక్క షాపులు, తెనాలి మండలంలో 31 షాపులకు



కొల్లిపర మండలంలో 29 షాపులకు ఈ పథకం అమల్లోకి వచ్చింది. వచ్చే నెల నుండి ఈ షాపులవారు బిల్లు చెల్లించాల్సిన పనిలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కురగంటి రఘు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి : ఎమ్మెల్యే సూచన

**- వాతావరణం గమనించి వరి కోతలు కోయాలి**
**- పరిస్థితిని బట్టి రైతు సేవా కేంద్రాలను సంప్రదించి టార్పాలిన్లు వినియోగించుకోవాలి**
**- రైతుల కోసం 540 టార్పాలిన్లు సిద్ధం**
**- ధాన్యం విక్రయాలకు ప్రభుత్వ వాట్సాప్ నెంబర్ 73373 59375 సేవలు సద్వినియోగం చేసుకోవాలి**
**- నియోజకవర్గంలో ఇప్పటికే 3798.8 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**
**- రైతులకు రూ.ఎనిమిది కోట్ల15లక్షలు చెల్లింపు**
**-ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**



అవనిగడ్డ: నవంబర్ 21 లక్ష్యం న్యూస్

భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో వరి పండించిన రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు వాతావరణ పరిస్థితి గమనించి ప్రస్తుతం రోడ్లపై, ఖాళీ స్థలాల్లో ఆరబెట్టుకున్న ధాన్యం సకాలంలో మిల్లులకు తరలించాలని, వరి కోత యంత్రాలతో కోసే ధాన్యం సకాలంలో మిల్లులకు తరలించాలని సూచించారు. అత్యవసర పరిస్థితిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంప్రదించి టార్పాలిన్లు సమకూర్చుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రభుత్వం మొత్తం 540 టార్పాలిన్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ధాన్యం విక్రయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపటంతో పాటు, తాజాగా రైతుల ధాన్యం విక్రయాలకు వాట్సాప్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యం విక్రయించేందుకు నూతనంగా ప్రవేశపెట్టిన వాట్సాప్ నెంబర్ 73373 59375 నెంబరుకు వాట్సాప్ ద్వారా హాయ్ చెబితే, సేవల వినియోగం పట్ల మార్గదర్శకం చేస్తుందని వివరించారు. ఈ విధానంలో రైతులు తమకు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యాన్ని అమ్మవచ్చని తెలిపారు.అవనిగడ్డ నియోజకవర్గంలో చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి, కోడూరు మండలాల్లో ఇప్పటికే రూ.8.98 కోట్లు విలువైన 3798.8 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.8.15 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. చల్లపల్లి మండలంలో 725.04 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.కోటి 48 లక్షలు చెల్లించినట్లు తెలిపారు. ఘంటసాల మండలంలో 1942.56 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.నాలుగు కోట్ల 17లక్షలు చెల్లించినట్లు తెలిపారు. మోపిదేవి మండలంలో 1056.56 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.రెండు కోట్ల 33లక్షలు చెల్లించినట్లు చెప్పారు. కోడూరు మండలంలో 74.64 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.17లక్షలు చెల్లించినట్లు వివరించారు.

**అందుబాటులో గోనెసంచులు**

నియోజకవర్గంలోని ప్రతి రైతు సేవా కేంద్రంలో రైతుల కోసం ఆయా కేంద్రాల పరిధిలో ఉత్పత్తి అయిన ధాన్యం పరిమాణానికి అనుగుణంగా 5వేల నుంచి ఏడు వేల వరకూ గోనె సంచులను అధికారులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

**274 జీపీఎస్ వాహనాలు**

నియోజకవర్గంలో రైతుల కోసం జీపీఎస్ చేసిన లారీలు, ట్రాక్టర్లు 274 అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. చల్లపల్లి మండలంలో 120 వాహనాలు, ఘంటసాల మండలంలో 122 వాహనాలు, మోపిదేవి మండలంలో ఇరవై వాహనాలు, కోడూరు మండలంలో పది వాహనాలు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. రైతులకు అన్ని విధాలుగా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వప్రైవేటీకరణ

# విధానాలను ప్రతిఘటిస్తాం



**గుంటూరు నవంబర్ 21 (లక్ష్యం న్యూస్ )** బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో దేశ సంపద అధిక భాగం ఆదాని%-%అంబానీ సంస్థలకు మళ్లిపోయిందనిజిల్లా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతరావు విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ దారుణమని, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి బీజేపీ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేక, కార్మికులకు వేతన భద్రత లేకుండా కార్మికుల కష్టాన్ని కొద్ది మంది పెద్దల చేతుల్లో పెట్టారని అన్నారు.రైతులు ఢిల్లీలో పోరాడుతుంటే వారిని అడ్డుకునేందుకు వాటర్ప్రూఫ్ బారికేడ్లు వేసి బీజేపీ ప్రభుత్వం అమానుషంగా వ్యవహరించిందని, ఇప్పటికే 75 మంది మరణించినా కేంద్రానికి బాధ లేదని హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల అనుమతి లేకుండా చట్టాలను దొంగదారిన తీసుకువస్తున్నారని విమర్శించారు.

ఈ పరిస్థితులపై నిరసనగా నవంబర్ 26న దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని, గుంటూరు జిల్లావాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎం డి ఎం మత్తుపదార్థాల పట్టివేత




**గుంటూరు నవంబర్ 21 (లక్ష్యం న్యూస్)**

బెంగళూరు నుండి నగరానికి మత్తుపదార్థం సరఫరా చేస్తున్న ఇరువురి యువకులను అరెస్టు చేసినట్లు సౌత్ డిఎస్పి భానోదయ వెల్లడించారు. శుక్రవారం నల్లపాడు పోలీస్ స్టేషన్ లోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్టు వివరాలు వెల్లడించారు .విశాల్ ,,బత్తుల శ్రీనివాస్ అనే యువకులను చాకచక్యంగా పట్టుకున్నామన్నారు. వారి నుండి 11 గ్రాముల ఎండిఎం మత్తు పదార్థం స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. సుమారు 30 వేల రూపాయలు విలువచేసే ఈ మత్తు పదార్థాన్ని బెంగళూరులోని సంజయ్ అనే వ్యక్తి నుండి తీసుకుని, గుంటూరులో కాజా అనే వ్యక్తికి సరఫరా చేయడం జరిగిందన్నారు. అందుకుగాను వీరికి 2000 రూపాయల సుఫారిని కాజా ఇచ్చినట్లు దర్యాప్తులో తేలిందన్నారు ఇదే కేసులో కాజా ,విజయ .సాగర్ అనే మరో ఇరువురు పరారీలో ఉన్నారని ,వారిని అరెస్టు చేసిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని డిఎస్పి భానోదయ వివరించారు.ఈగల్ టీం నుండి వచ్చిన సమాచారం మేరకు ఈ అరెస్టు చేసినట్లు ఆమె వెల్లడించారు

# రాష్ట్రంలో SIR అమలు నిలిపివేయాలి



**గుంటూరు నవంబర్ 21 (లక్ష్యం న్యూస్ )**

రాష్ట్రంలో ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ (%వా×=%) ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం గుంటూరు కొత్తపేటలోని సిపిఐ కార్యాలయం మల్లయ్య లింగం భవన్ లో మీడియా సమావేశంలో జంగాల అజయ్ కుమార్ మాట్లాడారు.ఎన్నికల కమిషన్ ఎలాంటి నోటిఫికేషన్ జారీ చేయకపోయినా ప్రభుత్వం చేపడుతున్న %వా×=% సన్నాహాలు చట్టవిరుద్ధమని తెలిపారు.%వా×=% అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, బీహార్లో పేదలు, వలస కూలీలు, మైనారిటీల ఓటు హక్కులు కోతకు గురైన దాఖలాలు ఉన్నాయని గుర్తు చేశారు. రెండు దశాబ్దాల క్రితం 2002 జాబితాలో లేని పెద్దలకు ఇప్పుడు సర్టిఫికెట్లు సమర్పించాలని నిర్బంధించడం ప్రజాస్వామ్యానికి అవమానమని పేర్కొన్నారు.అలాగే హర్యానా%-%కర్ణాటకల్లో నకిలీ ఓటర్ల చేర్పు బయటపడినా, ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. వివాదాస్పదమైన ఈ %వా×=%ను ఆంధ్రప్రదేశ్లో అమలు చేయకుండా తక్షణమే నిలిపివేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ సర్ వల్ల కలిగే నష్టాలను వివరించడానికి ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల చీఫ్ ఎలక్షన్ కమిషన్ వివేక్ యాదవ్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. తక్షణమే ఎన్నికల కమిషన్ అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చేనేత సదస్సు జయప్రదం చేయండి




చేనేత సదస్సును జయప్రదం చేయాలని నినాదాలు చేస్తున్న నాయకులు

**చీరాల నవంబరు 21 (లక్ష్యం న్యూస్)**

ఈనెల 30న నిర్వహించే రాష్ట్ర చేనేత సదస్సును జయప్రదం చేయాలని చేనేత నాయకులు దామర్ల శ్రీకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గోలి సదాశివరావు కళ్యాణమండపంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ తో పాటుగా మిగిలిన వక్తలు మాట్లాడుతూ ఏ ప్రభుత్వాలైన చేనేతలకు శాశ్వత పరిష్కారం చూపించకుండా కంటి తుడుపు చర్యలుగా రూ.10000 లేదా రూ.20,000 ఆర్థిక సాయం మాత్రమే అందించి చేతులు దులుపుకుంటున్నాయన్నారు. చేనేతలకు శాశ్వత ఉపాధి పథకాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. కార్యక్రమంలో రవి, భాస్కరరావు, వెంకట్రావు, చేనేత నాయకులు, చేనేత కార్మికులు, ఇంకా వివిధ అనుబంధ వృత్తుల చేనేతలు పాల్గొన్నారు

# దివిసీమలో ముమ్మరంగా ప్రారంభమైన వరి కోతలు



**చల్లపల్లి నవంబర్ 21 లక్ష్యం న్యూస్**

కృష్ణా జిల్లా దివిసీమలో వ్యవసాయ పనులు ముమ్మరముగా ప్రారంభమయ్యాయి వరి పంట ఆశాజనకంగా ఉండటంతో ఈసారైనా చేసిన అప్పులు తీరుతాయని ఆశ భావంతో రైతులు ఉన్నారు ఇటీవల తుఫాన్ ప్రభావంతో వీచినవీదురుగాలులకు పంట పొలాల్లోనే వరి పంట నేలకొరిగిన అంతగా నష్టం వాటిల్లకపోవడంతో రైతులు కొంతవరకు ఊపిరి పీల్చుకున్నారు అయినా వాతావరణంలో మార్పులు సంభవించడంతో ఆందోళన చెందుతున్న రైతులు అంది వచ్చిన వరి పంటను కాపాడుకోవాలని ఎక్కడెక్కడ వరి కోతలను ప్రారంభించడంతో వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి అన్ని ప్రాంతాలలో వరి కోతలు ప్రారంభం కావడంతో వ్యవసాయ కూలీల కొరత ఏర్పడడంతో గుంటూరు జిల్లా రేపల్లె నుండి మరికొన్ని ప్రాంతాల నుండి ప్రత్యేక వాహనాలలో కూలీలను తీసుకుని వచ్చి వరి కోతలకు ఇస్తున్నారు వరి కోతలు అన్ని ప్రాంతాల్లో ప్రారంభం కావడంతో కూలీల కొరత ఏర్పడిందని ఖర్చులు పెరిగాయని రైతులు తెలుపుతున్నారు

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శనివారం 22-11-2025

# బహిరంగంగా మద్యపానం చేస్తే చర్యలు తప్పవు..

## వెదుల్లపల్లి ఎస్సై భాగ్యరాజ్.



**బాపట్ల రూరల్ నవంబర్ 21( లక్ష్యంన్యూస్)**
బాపట్ల జిల్లా వెదుల్లపల్లి పీఎస్ స్టువర్ట్‌పురం అవుట్‌స్కర్ట్స్ ప్రాంతంలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ ఉన్నవారికి మద్యపానం చెయ్యద్దు అని ఎస్సైభాగ్యరాజ్ చెప్పారు. కౌన్సిలింగ్ ఇచ్చారు. బాపట్ల మండలం స్టువర్టుపురం శుక్రవారం మద్యం సేవించడం ప్రజా శాంతి భద్రతలకు వ్యతిరేకమని స్పష్టంగా తెలియజేశారు . అలాగే వారి పై చట్టపరమైన చర్యలతోపాటు జరిమానాలు కూడా విధించామని అని చెప్పారు.వెదుల్లపల్లి పీఎస్ పరిధిలో ఎవరైనా బహిరంగంగా మద్యం సేవించే యత్నం చేసిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ శాఖ హెచ్చరిచాం అని అన్నారు. ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలు చేయవద్దని ఎసై భాగ్యరాజ్ తెలియజేశారు. వారితో పాటు పోలీసు సిబ్బంది కూడా ఉన్నారు..

# రాజుపాలెం ఎస్సై గా సిహెచ్. మణి కృష్ణ.


రాజుపాలెం ఎస్సై గా బాధ్యత లు స్వీకరిస్తున్న సిహెచ్ మణి కృష్ణ

**లక్ష్యం.రాజుపాలెం:-**
రాజుపాలెం నూతన ఎస్సై గా సిహెచ్. మణి కృష్ణ శుక్రవారం భాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా రొంపిచర్ల మండలం నుండి రాజుపాలెం కు వచ్చారు. రాజుపాలెం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కె.వేణుగోపాల్ స్పెషల్ బ్రాంచ్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన మణి కృష్ణ మాట్లాడుతూ మండలంలో శాంతిభతతులను కా పా డ తా వ ు ని , నే రా ల ు న ు నియంత్రిస్తామన్నారు.

# ఆర్ ఆర్ ఆర్ పెయింట్ షాప్ ను ప్రారంభించిన

## వైఎస్ఆర్సిపి నాయకులు దేవినేని అవినాష్



తెనాలి నవంబరు21(లక్ష్యంన్యూస్) రంగుల రంగంలో విశేష అనుభవం గడించిన కారు మంచి చిన్నారి(రాజేష్) స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్.ఆర్.ఆర్ పెయింట్ షాపును విజయవాడ తూర్పు నియోజకవర్గ వైయస్సార్సీపి ఇన్చార్జి దేవినేని అవినాష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అవినాష్ ఆర్. ఆర్.ఆర్. పెయింట్స్ షాపు ప్రొప్రైటర్ కారుమంచి చిన్నారి(రాజేష్) వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కారుమంచి రాకేష్, రూపేష్, కారుమంచి ప్రకాష్ వంపుగుళ్ల రఘు బాబు, కారుమంచి పవన్ కుమార్, కే.జి.ఎఫ్. కిరణ్ గంటా సురేష్, దేవినేని అవినాష్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి చెరువుని పరిశీలించిన ప్రజా సంఘాలు




**పెదకాకాని, నవంబర్ 21. లక్ష్యం న్యూస్:**
మండలం పరిధిలోని వెనిగండ్ల గ్రామంలో శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంచినీటి చెరువుని పరిశీలించిన ప్రజాసంఘాల నాయకులు.ఈ సందర్భంగా వెనిగండ్ల గ్రామ ఉపసర్పంచి కొండమడుగుల వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం నాణ్యమైన మంచినీరు అందించాలని ఉద్దేశంతో చెరువు చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి చెరువు శుభ్రపరిచి, దూరదృష్టితో త్రాగునీరు సమస్య రాకుండా ఉండాలని ఉద్దేశంతో చెరువు శుభ్రం చేసి రెండు మోటార్ల ద్వారా చెరువు నింపుతున్నామని అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ పెదకాకాని మండలంలో మిగతా గ్రామాలలో చెరువులు వెనిగండ్ల చెరువుని ఆదర్శంగా తీసుకొని ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలని తక్షణమే చెరువులన్నీ నింపాలని వెనిగండ్ల చెరువు వద్ద ఫిల్టర్ అయిన వాటరు గ్రామంలో ప్రజలకు సప్లై అయ్యే మెయిన్ పైపు పగిలి సంవత్సరం నుండి నీరు వృధాగా పోతున్న పైపులు మరమ్మతులు చేయలేదని వెంటనే పైపులు మరమ్మతులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రాజా రమేష్, బొంతు శివారెడ్డి, కొల్లి కొండ ఏడుకొండలు,షేక్ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి మంచినీటి సరఫరా పునరుద్ధరణ



**గుంటూరు నవంబర్ 21( లక్ష్యం న్యూస్)**
నగర కమిషనర్ శ్రీనివాసులు ప్రత్యేక పర్యవేక్షణలో తక్కెళ్ళపాడు వాటర్ వర్క్స్ పనులు, మరమ్మత్తులు ఒకరోజు ముందుగానే పూర్తయ్యాయి. తొలుత మూడు రోజులపాటు అంటే ,శనివారం వరకు మంచినీటి సరఫరా బందును అధికారులు ప్రకటించారు. మూడు రోజులపాటు మరమ్మతులు నిర్వహిస్తామని ,మంచినీటి సరఫరా నిలిచిపోతుందని ప్రకటించారు .అందుకు తగ్గట్టుగా ప్రజలను అప్రమత్తం చేశారు. అనుకున్నట్లుగా రెండు రోజులు ముందుగానే పనులు పూర్తి చేశారు. శుక్రవారం సాయంత్రానికి పాక్షికంగానూ ,శనివారం నుండి పూర్తిగా యధాతధంగా మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకున్నారు .నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఆయా పనులు జరిగే ప్రాంతానికి వెళ్లి పర్యవేక్షణ జరిపారు. మరమ్మతు పనులు సాధ్యమైనంత వరకు త్వరితంగా పూర్తిచేసేందుకు సహాయ సహకారాలు అందించారు. దాంతో ఒకరోజు ముందుగానే మంచినీటి సరఫరా పునరుద్ధరణ సాధ్యమైంది. మంచినీటి సరఫరా పునరుద్ధరణకు ప్రత్యేక చొరవ చూపిన నగర కమిషనర్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పైపులైన్ల మరమ్మత్తులను త్వరితంగా పూర్తి చేయాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండాచూడాలని కోరారు.

## న్యాయస్థానాలఎదుటనేరస్తులబలప్రదర్శనలతో,

# న్యాయవ్యవస్థపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు ప్రత్తిపాటి

**-పసుమర్రులో 11.20 ఎకరాల చెరువు ఆక్రమణ..**
**అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారాన్ని రెవెన్యూ అధికారులు వెంటనే నిగ్గుతేల్చి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**
**-మున్సిపల్ అధికారులు.. కృష్ణారెడ్డి డొంకలోని ఆక్రమణలు వెంటనే తొలగించాలి.**
**-సీసీఐ అధికారులు నిబంధనలు సడలించైనా పత్తి రైతుల్ని ఆదుకోవాలి.**
**-ప్రజాసమస్యల పరిష్కార వేదికలో (ప్రజాదర్బార్) భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, విలేకరులతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**




**చిలకలూరిపేట నవంబర్ 21 లక్ష్యం న్యూస్**
గత పాలకుల భూ దోపిడీ, ప్రభుత్వ స్థలాలు, ప్రజల భూముల అన్యాక్రాంతం ఇప్పట్లో కొలిక్కి వచ్చేట్టు కనిపించడం లేదని, ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే భూ ఆక్రమణల సమస్యల్ని ప్రభుత్వం, అధికార యంత్రాంగం పరిష్కరిస్తున్నా, మరలా రోజురోజుకీ కొత్తవి పుట్టుకొస్తున్నాయని మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించి ప్రజల నుంచి సమస్యల తాలూకా అర్జీలు స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు.

**జగన్ నియంత్రత్వ పోకడలు..రాజ్యాంగ విరుద్ధ చర్యలపై న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరించాలి**

అడ్డగోలుగా ఆర్థిక నేరాలకు పాల్పడి, ఇప్పటికే 16 నెలలు జైలు జీవితం గడిపిన జగన్, తాజాగా సీబీఐ కోర్టుకు హాజరయ్యే క్రమంలో హంగామా సృష్టించడం ప్రజాస్వామ్య నిబంధనలకు పూర్తి విరుద్ధమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. గౌరవించాల్సిన న్యాయస్థానాలు, న్యాయమూర్తుల ఎదుట బలప్రదర్శనలు చేయడం కోర్టుకు గైర్హాజరు అవ్వాలన్న జగన్ ముందస్తు ప్రణాళికలో భాగమేనన్నారు. న్యాయస్థానాలు అందరి విషయంలో ఒకే విధంగా ఉంటాయనే భావనను ప్రజలకు కలిగించడంలో న్యాయవ్యవస్థ పక్షపాతంగా వ్యవహరించాలని, జగన్ నియంత్రత్వపోకడలు, రాజ్యాంగ విరుద్ధ చర్యలపై న్యాయస్థానాలు ప్రత్యేక దృష్టి సారించి, భవిష్యత్ లో నిన్నటి తరహా ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. న్యాయస్థానాల ఎదుట నేరస్తుల బలప్రదర్శనలు..ఇతర చర్యలతో న్యాయవ్యవస్థపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయన్నారు.

**చెరువు అన్యాక్రాంతం వ్యవహారం నిగ్గుతేల్చండి..**

పసుమర్రు గ్రామంలోని 11.20 ఎకరాల చెరువును పట్టాభూమిగా మార్చి అక్రమ రిజిస్ట్రేషన్ చేసి, అన్యాక్రాంతం చేసినట్టు, స్థానికంగా ఉన్న కృష్ణారెడ్డి డొంకలో ఆక్రమణలు పెరిగిపోయినట్టు నేడు ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినట్టు ప్రత్తిపాటి తెలిపారు. సర్వే నంబర్లు జాగ్రత్తగా పరిశీలించి, రీసర్వే చేసి చెరువు అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారం నిగ్గుతేల్చి, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారుల్ని ఆదేశించామని, పట్టణ వ్యాప్తంగా ఉన్న కాలువలు, రోడ్లపై ఉన్న ఆక్రమణల్లో చాలావరకు తొలగించామని, మిగిలిన వాటిపై కూడా దృష్టి పెడతామని ప్రత్తిపాటి చెప్పారు.

**ఆక్రమణల వల్ల ప్రజలతో పాటు.. ఆక్రమణదారులకు, భవన యజమానులకూ నష్టమే**

కాలువలు, రోడ్లు ఆక్రమించడం..నిర్మాణాలు చేపట్టడం గత ప్రభుత్వ హయాంలో చాలామందికి పరిపాటిగా మారింద ని, ఈ ప్రభుత్వం ఆక్రమణల్ని ఉపేక్షించబోదని ఆయన స్పష్టంచేశారు. వాహనాలు, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా రోడ్లు, డ్రైన్లు ఆక్రమిస్తే అది ఎప్పటికైనా సమస్యగానే మారుతుందని, ఆక్రమణల వల్ల తమ స్థలాలు, భవనాల విలువ కూడా తగ్గిపోతుందనే నిజాన్ని ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. నివాసాలు లేని పేదలకు టిడ్కో గృహాలు నిర్మించామని, వాటిని సద్వినియోగం చేసుకోకుండా కాలువలపై నిర్మాణాలు చేపట్టడం ఎంతమాత్రం సరైన పద్ధతి కాదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు.

**నిబంధనలు సడలించైనా పత్తి రైతులకు న్యాయం చేయాలని అధికారుల్ని కోరాం..**

సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లలో వేగం పెంచాలని, తేమ నిబంధనలు సడలించైనా రైతులకు న్యాయం చేయాలని సీసీఐ అధికారుల్ని కోరినట్టు ప్రత్తిపాటి చెప్పారు. సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉన్నందున, ముఖ్యమంత్రి కూడా దృష్టి పెట్టారన్నారు. పత్తి రైతులు ఈ ఏడాది తీవ్రంగా నష్టపోయి, చెప్పలేని బాధలో ఉన్నారనే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్టు మాజీమంత్రి తెలిపారు. రైతుల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి తప్పకుండా న్యాయం చేస్తారనే నమ్మకం రైతాంగంలో ఉందన్నారు.

**కార్డుదారులకు రేషన్ అందకపోతే వెంటనే ఫిర్యాదు చేయండి**

రేషన్ పంపిణీలో జరిగే అవకతవకలు, కార్డుదారులకు సకాలంలో సరుకులు ఇవ్వకపోయినా వెంటనే అధికారులకు తెలియచేయాలని ప్రత్తిపాటి ప్రజలకు సూచించారు. రేషన్ సరకుల పంపిణీ పేదల్ని దృష్టిలో పెట్టుకొని చేపట్టడం జరిగిందని, కార్డుదారులకు నిర్ణీత వేళల్లో డీలర్లు విధిగా రేషన్ ను అందించాలని ప్రత్తిపాటి సూచించారు.

**అర్జీల పరిష్కారంపై ముఖ్యమంత్రి కార్యాలయం, టీడీపీ కేంద్ర కార్యాలయం ప్రత్యేక శ్రద్ధ పెట్టాయి**

ప్రజలందించే అర్జీల పరిష్కారంపై అధికారుల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటున్నామన్న ప్రత్తిపాటి.. ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు, టీడీపీ కేంద్ర కార్యాలయం ప్రజాసమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. తమ దృష్టికి వచ్చే సమస్యల్లో ఎన్ని పరిష్కరించాము..ఎన్ని అపరిష్కృతంగా ఉన్నాయి... ఎందుకు పరిస్కారం కాలేదనే వివరాల్ని కూడా కేంద్ర కార్యాలయంలోని గ్రీవెన్స్ విభాగానికి తెలియచేస్తున్నట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు.

కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు,మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 'సర్దార్'కాంస్యవిగ్రహఏర్పాటుశుభపరిణామం : ప్రత్తిపాటి

**-ఉక్కు మనిషి భారతావనికి, భావితరాలకు చేసిన సేవలు నేటితరానికి తెలియాలి.**
**-పట్టణంలోని ఎన్.ఆర్.టీ కూడలిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట నవంబర్ 21 లక్ష్యం న్యూస్**
ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా పట్టణంలో కాంస్య విగ్రహం ఏర్పాటుకు పూనుకోవడం శుభపరిణామమని, 560 సంస్థానాల విలీనంతో భారత్ ను ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా మార్చిన ఘనత పటేల్ కే దక్కుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణంలోని ఎన్.ఆర్.టీ కూడలిలో నియోజకవర్గ బీజేపీ శ్రేణులు సహకారంతో ఏర్పాటు చేయనున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అక్కడే ఉన్న మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న తిరంగా యాత్రను కూటమిశ్రేణులతో కలిసి ప్రారంభించిన ప్రత్తిపాటి అనంతరం విలేకరులతో మాట్లాడారు. వల్లభాయ్ పటేల్ భిన్నత్వంలో ఏకత్వానికి విశేష కృషి చేశారని, దేశం కోసం, భావితరాల భవిత కోసం కృషి చేసిన మహనీయుల్లో ఆయనది అగ్రస్థానమన్నారు. భారతావని నిర్మాణంలో ఆయనపాత్ర ఎంతో ఉందన్నారు. అటువంటి వారికి నివాళిగా వారి సేవల్ని స్మరించుకుంటూ నేటి తరాలకు వారి గొప్పతనం తెలియచేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో






భాగంగా కూటమినాయకులతో కలిసి ప్రత్తిపాటి తిరంగా యాత్రలో కిలోమీటర్ పైగా నడిచారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు , జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ గారు, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణిచంద్రరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీజేపీ నాయకులు పోట్రూ పూర్ణచంద్రరావు, మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవ వేడుకలు





**నరసరావుపేట నవంబర్ 21 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట రావిపాడు రోడ్ లో కోమల కన్వెన్షన్ హాల్ నందు బరంపేట లీలా వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ కేపీ రంగారావు, ప్రధాన అర్చకులు రత్నాకరం, ప్రసాదు, బాచి మరియు శ్రీ వెంకటేశ్వర విష్ణు సహస్రనామ సమాజం వారి 20 వార్షికోత్సవం సందర్భంగా శ్రీ శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడినవి. పూజలో శ్రీ రాయుడు బ్రహ్మయ్య వెంకటలక్ష్మి దంపతులు, ఉప్పతల శ్రీనివాసరావు పద్మావతి దంపతులు పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించబడినవి. అనంతరం 2000 మందికి అన్న ప్రసాద వితరణ జరిగినది. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన భక్తులను ఆకర్షించినది. ఈ కార్యక్రమంలో బరంపేట వెంకటేశ్వర స్వామి దేవస్థానం భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నిడమానూరి సురేంద్ర చేగు వెంకటేశ్వరరావు, అయినవోలు సాంబశివరావు, మంగవల్లి ప్రసాదరావు దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం చేస్తాం



**గుంటూరు నవంబర్ 21 (లక్ష్యం న్యూస్)**
తూర్పులో గూడు లేని వారందరికీ ఇళ్ల స్థలాలు, ఇల్లు అందిస్తామని ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం పొన్నూరు రోడ్లోని తన కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గం లోని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు .స్వయంగా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రజా అర్జీలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తూర్పు లోని దశాబ్దాలుగా నివసిస్తున్న పేదలందరికీ జీవో నెంబర్ 30 ద్వారా ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. అలాగే ఇళ్ల స్థలాలు లేని వారి కోసం ప్రత్యేకంగా గృహాలు నిర్మిస్తామని చెప్పారు. అలాగే నగరంలో తాగునీటి సమస్యలను, విద్యుత్తు సమస్యలను ,రోడ్ల సమస్యలను ,పారిశుద్ధ్య సమస్యలను, పరిష్కరిస్తామని చెప్పారు. పేదల అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పయనిస్తుందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రజా దర్బార్ యొక్క లక్ష్యమని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. ప్రజాసమస్యలను అధికారులతో కలిసి త్వరలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

# తక్కెళ్ళపాడు గ్రామంలో కార్తిక పాడ్యమి వన సమారాధనలో ఏ పి విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ నియోజకవర్గం**

తక్కెళ్ళపాడు గ్రామంలో శుక్రవారం నాడు కార్తిక పాడ్యమి సందర్భంగా నిర్వహించిన వన సమారాధన భోజన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మహిళలు, కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన కార్తిక వన సమారాధన భోజనాలలో పాల్గొని, వారి సేవాభావాన్ని ఎమ్మెల్యే ప్రశంసించారు. కార్తిక మాసం ఆధ్యాత్మికతకు, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ఐక్యతను మరింత పటిష్టం చేస్తాయని ఆమె తెలిపారు.

అదేవిధంగా మహిళల భాగస్వామ్యం, సమిష్టి కృషితో నిర్వహిస్తున్న ఈ వన సమారాధన కార్యక్రమం గ్రామ



సంస్కృతి పరిరక్షణకు దోహదపడుతున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, మహిళా



సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శరణాలయం సేవలు భేష్...

**మంగళగిరి నవంబర్ 21 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరి రాయల్ బ్యాంకెట్ లో శుక్రవారం డిసెంబర్ 14వ తేదీన జరిగే చినకాకాని షైన్ ఆనంద శరణాలయం వార్షికోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. షైన్ ఫౌండేషన్ చైర్మన్ డీజీ నాయక్ అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వేమూరి బాలకృష్ణ హాజరై ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడారు. శరణాలయం నిర్వాహకులు కొత్త భవనం నిర్మాణం చేసి గత ఏడు సంవత్సరాల నుంచి బాలబాలికలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ సేవలందించడం అభినందనీయమన్నారు. పుర ప్రముఖులు నన్నపనేని నాగేశ్వరరావు మాట్లాడుతూ శరణాలయంలో ప్రతి ఏడాది వార్షికోత్సవం నిర్వహిస్తూ బాల బాలికలు స్వయంగా శిక్షణ పొంది ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల వలన వారిలోని కళారూపాలను బయటకు తీసుకురావడానికి ఒక వేదికగా ఉంటుందన్నారు. సమాజంలో మనిషి తాను అభివృద్ధి చెందటంతో పాటు సమాజానికి కూడా తోడ్పాటు ఇవ్వాలన్నారు. తమ ఇళ్లల్లో జరిగే శుభకార్యాల సందర్భంలో శరణాలయం బాల బాలికలకు సహాయం అందించే విధంగా మానవతా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. చదువుకునే



బాలబాలికలకు సహాయ సహకారాలు అందిస్తే భవిష్యత్తులో వారు సమాజానికి తోడ్పాటు అందిస్తారన్నారు. పెదవడ్లపూడి మాజీ సర్పంచ్ అన్నే చంద్రశేఖర్ మాట్లాడుతూ 11 సంవత్సరాలు అద్దె భవనంలో ఉండి పిల్లలకు సేవలు అందించి, గత ఏడు సంవత్సరాలు నుంచి సొంత భవనంలోకి వచ్చి బాల బాలికలకు అన్ని తానై సేవలందిస్తున్న శరణాలయం నిర్వాహకులు నాయక్ దంపతుల కృషి, పట్టుదల పలు ధార్మిక సంస్థలకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, వివిధ రంగాల ప్రముఖులు అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, గాజుల శ్రీనివాసరావు, తుల్లిమిల్లి రామకృష్ణ, కొలిశెట్టి రాము, వీవీ ప్రసాద్, మేకల మోహనరావు, గోవాడ రవి, అందే మురళీ మోహనరావు, మాజేటి గోపాలకృష్ణ, పందేటి సాంబశివరావు, బైరబోయిన శ్రీనివాసరావు, శరణాలయం నిర్వాహకురాలు శ్రీమతి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# వంక దారిరామలింగం పార్థీవదేహానికి నివాళులర్పించిన ప్రత్తిపాటి

**యడ్లపాడు నవంబర్ 21 లక్ష్యం న్యూస్**

ప్రముఖ సినీ దర్శకుడు వి. సముద్ర తండ్రి, యడ్లపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబా తాత గారైన, వంకదారి రామలింగం మృతి చెందగా బోయపాలెం గ్రామంలోని వారి నివాసం వద్ద ఉంచినపార్థివదేహాన్నిమాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుసందర్శించి, నివాళులార్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించరు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు పిల్లి స్టిఫెన్ కరుణాకర్ తండ్రి పిల్లి దైవ ప్రసాదరావు (రిటైర్డ్ టీచర్) మృతి చెందగా, గ్రామంలోని వారి నివాసం వద్ద ఉంచిన పార్థివ దేహాన్ని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించి నివాళులర్పించి వారి



కుటుంబసభ్యులను పరామర్శించరు. ప్రత్తిపాటి వెంట సీనియర్ నాయకులు నెల్లూరి సదాశివరావు, కుర్రా రత్తయ్య, కామినేని సాయిబాబు, ముత్తవరపు రామారావు,పోపూరి



వెంకయ్య, పోపూరి రాఘవయ్య, పోపూరి వెంకట రత్తయ్య, పోపూరి నాగేశ్వరరావు, ఉప్పలపాటి శ్రీనివాసరావు, గోనుగుంట్ల శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# పూర్తి ప్రణాళికతో ధాన్యం సేకరణ చేపట్టాలి కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల నవంబర్ 21( లక్ష్యం న్యూస్)**

ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తి ప్రణాళికతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ధాన్యం సేకరణ ప్రక్రియపై జిల్లా, మండలం, సచివాలయాల స్థాయి అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రైతుల పండించిన ధాన్యం సేకరించడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. వ్యవసాయశాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతుల ఇళ్లకు వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఒక్కొక్కరు 30 ఇళ్లను ఎంపిక చేసుకుని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులకు వివరించాలన్నారు. ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందనే విషయాలపై రైతులలో చైతన్యం తీసుకురావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చక్కని ప్రణాళిక రూపొందించాలన్నారు. ఆమేరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో ఎన్ని ఎకరాలలో ధాన్యం పంట సాగు చేశారో, ఎంత ధాన్యం ఉత్పత్తి జరుగుతుందో.. ప్రణాళికల రూపొందించుకోవాలన్నారు. ఆర్ ఎస్ కే లకు ఏ రోజు ఎంతమంది రైతులు ధాన్యం విక్రయించడానికి వస్తారో ప్రణాళికలతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో 2.16 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేశారని ప్రాథమిక సమాచారం ఉందన్నారు. వారి కొరకు 117 ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు. టార్పాలిన్ పట్టలు, గోనె సంచులు సిద్ధం చేసుకోవాలన్నారు. రైస్ మిల్లులు వివరాలు అందుబాటులో ఉండాలన్నారు. రైతుల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ కల్టివేట్ యాప్ అమల్లోకి తీసుకురానున్నదని చెప్పారు. సాగు దిగుబడి లక్ష్యంతో పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. రైతులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ కోసం ధాన్యం సేకరణ బృందాలు సిద్ధంగా ఉండాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట తెలిపారు.




జిల్లాలో 260 ఆర్ఎస్ కె లు ఉన్నాయని, వాటిలో 117 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 60 తేమ యంత్రాలు సిద్ధంగా ఉంచామని, 73 మిల్లులను ఎంపిక చేశామన్నారు. 13 లక్షల గోనె సంచులు ధాన్యం కొనుగోలుకు సిద్ధం చేశామన్నారు. అవసరమైతే సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం తరలించే వాహనాలకు జిపిఎస్ అనుసంధానించాలన్నారు. అక్రమాలకు తావులేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి అమీర్ బాషా, సంస్థ జిఎం శివపార్వతి, వ్యవసాయ శాఖ డిడి అన్నపూర్ణ, సచివాలయాల కోఆర్డినేటర్ యశ్వంత్, ఆర్ డి ఓ లు, మండల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# 95వ వార్డ్ పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్ పంపిణీ చేసిన:: కార్పొరేటర్ ముమ్మన దేముడు

**పెందుర్తి, లక్ష్యం ప్రతినిధి నవంబర్ 21::**

పెందుర్తి నియోజకవర్గం 95వ వార్డు పరిశుభ్రతకు పారిశుద్ధ్య కార్మికుల కృషి వెలకట్టలేమని పెందుర్తి బిజెపి నాయకులు,జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పేర్కొన్నారు. శుక్రవారం నాడు 95వ వార్డు ఎన్ఏడి లే అవుట్ పార్కులో స్థానిక వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు చేతులు మీదుగా జీవీఎంసీ పొరుగు సేవల పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్ ను పంపిణీ చేశారు,ఈ సందర్భంగా కార్పొరేటర్ ముమ్మన దేముడు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు సేవలు వెలకట్టలేమని వారు నిర్వహించే విధులు వలన వార్డు ఎంతో పరిశుభ్ర పడుతుందని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నదని తెలిపారు. 95వ వార్డులోని విధులు నిర్వహిస్తున్న పొరుగు సేవల






పారిశుద్ధ్య కార్మికులైన పురుషులకు రెండు జతల యూనిఫామ్,మూడు తువాళ్లు, మహిళల కార్మికులకు మూడు చీరలు,మూడు జాకెట్లు,మూడు తువ్వాలను అందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా వారికి ఇప్పటికే అవసరమయ్యే పనిముట్ల,గ్లౌజులు,పారలు,చీపుర్లు మొదలైనవి అందించడం జరిగిందని కార్పొరేటర్ ముమ్మన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలని ప్రతినిధులు అత్తిలి నాగేంద్ర కుమార్,సుంకరి సన్యాసిరావు,మరియు శానిటరీ ఇన్స్పెక్టర్,శానిటరీ సూపర్ వైజర్లు,పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి పట్టణం లో రేపు ఉదయం విద్యుత్ సరఫరా అంతరాయం

**మంగళగిరి నవంబర్ 21 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరి పట్టణ విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి రేపు ఉదయం అనగా తేదీ 22-11-2025, శనివారం పట్టణ పరిధిలోని గండాలయ్య పేట, కొత్తపేట, ఆర్ అండ్ బి బంగ్లా రోడ్, హాస్పిటల్ రోడ్, మెయిన్ బజార్,ఎయిమ్స్ గేట్ ,ఎకో పార్క్,పెద కోనేరు,హుస్సేన్ కట్టా మరియు గౌతమ్ బుద్ద రోడ్ ప్రాంతాలలో ఉదయం 07.00గంటల నుండి మధ్యాహ్నం 14:00 గంటల వరకు 11కేవీ లైన్ల మరమ్మత్తుల నిమిత్తము విద్యుత్ సరఫరాకు అంతరాయము కలుగును. కావున ఈ ప్రాంతంలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా తెలియజేయుచున్నాము. ఇట్లు G సురేష్ బాబు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,విద్యుత్ శాఖ మంగళగిరి.

# వాహనానికి, నడిపే వ్యక్తికి డాడీస్ రోడ్ భద్రత ఇస్తుందిలిస్టిక్కర్లాంచ్ చేసిన ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య




**నందిగామ నవంబర్ 21 లక్ష్యం న్యూస్**

నియోజకవర్గ టీడీపీ స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య వారి కార్యాలయం లో డాడీస్ రోడ్ క్యూ ఆర్ స్టిక్కర్ ను ప్రారంబించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని ప్రజలందరూ ఈ యాప్ ని మీ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకొని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. డాడీస్ రోడ్డు యాప్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి మాట్లాడుతూ వాహనాలు నడిపే వారికి డాడీస్ రోడ్ యాప్ స్టిక్కర్ ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డాడీస్ రోడ్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. వాహనాలకు "డాడీస్ రోడ్ యాప్" క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల ఎనిమిది రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ప్రమాద సందేశం, రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక, లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే "డాడీస్ రోడ్ యాప్" ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రాణాపాయ స్థితి నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే బంధువులకు సమాచారం అందజేస్తుందని తెలిపారు. ఈ యాప్ ద్వారా బ్లడ్ అవసరం, వైద్య సేవలు, వాహనాలు రాంగ్ పార్కింగ్ చేసిన అలర్ట్ మెసేజ్ వస్తుందన్నారు. అనుకోని ప్రమాదాల బారి నుండి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ యాప్ క్యూఆర్ స్టిక్కర్ చాలా అవసరమని అన్నారు. ప్రతీ వాహనదారునికి డాడీస్ రోడ్ క్యూ ఆర్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందని అన్నారు. నందిగామ నియోజకవర్గం డిస్ట్రిబ్యూటర్ నాగుల్ మీరాకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. నందిగామ నియోజకవర్గం ప్రజలందరూ వాహనాలు కలిగిన ప్రతీ ఒక్కరు తమ వంతు బాధ్యతగా డాడీస్ రోడ్ క్యూ అర్ స్టిక్కర్ ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఎంసి వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్, డాడీస్ రోడ్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ రాజలింగం, కూటమి నేతలు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# బిజెపిరాష్ట్రప్రధానకార్యదర్శినాగోతురమేష్ నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి నతాటిపర్తి జయరామిరెడ్డి



**చిలకలూరిపేట నవంబర్ 21 లక్ష్యం న్యూస్**

బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి, కోస్తా జిల్లాల జోనల్ ఇంచార్జి నాగోతు రమేష్ నాయుడుని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తిజయరామిరెడ్డిమర్యాదపూర్వకంగా కలిసిశాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, పట్టణ మాజీ అధ్యక్షులు పొత్తూరి బ్రహ్మానందం, నాదెండ్ల మండల మాజీ అధ్యక్షులు ఆల శివకోటి రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగండ్ల వీరయ్య, నాదెండ్ల మండలకిసాన్ మోర్చా మాజీ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు చేకూరి అన్నపూర్ణమ్మ, నల్లమోతు రంగారావు, చల్లపల్లి శ్రీహరి రావు, జరుగుమల్లి జయరావు, షేక్ బాజీ తదితరులు వున్నారు.

# ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి



**గుంటూరు నవంబర్ 21 (లక్ష్యం న్యూస్)**

వరిధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనగోలు చేయాలని, ఈ నెల 26న జరిగే కార్మిక,కర్షక నిరసనను జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మన్నవ నాగమల్లేశ్వరరావు కోరారు. బ్రాడిపేటలోని సంఘం జిల్లా కార్యాలయంలో కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బొట్ల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలోమన్నవనాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో వరికోత ప్రారంభమయ్యాయని, తుఫాను హెచ్చరికల నేపథ్యంలో తక్కువ ధరలకు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకొంటున్నారన్నారు. ప్రభుత్వం మద్దతు ధర క్వింటాకు 2389రూ? ప్రకటించినా తేమ శాతం అధికంగా వుందనితిరస్కరించడంసరికాదన్నారు. తేమతో సంబంధం లేకుండా ప్రభుత్వమే మద్దతు ధరకు కొనగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులిచ్చి పంట ఋణాలు మంజూరు చేయాలని, అన్నదాత సుఖీభవ పథకాన్ని కౌలు రైతులకు వర్తింప చేసి 20వేలు పంట సహాయాన్ని ఇవ్వాలని కోరారు. ఇటీవల సంభవించిన తుఫానులో జిల్లాలో ప్రత్తి, మినుము పూర్తిగా దెబ్బతిన్నాయని, వారికి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈనెల 26న జిల్లా కేంద్రంలో జరిగే కార్మిక కర్షక నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కౌలు రైతు సంఘం నాయకులుపి.కృష్ణ,వై.నాగేశ్వరరావు, నల్లపు నిలాంబరం తదితరులు పాల్గొన్నారు.

# బేస్ బాల్ పోటీలలో జిల్లాజట్టుకు హైవెండ్ విద్యార్థులు ఎంపిక

**బాపట్ల నవంబర్ 21(లక్ష్యం న్యూస్)**

హైవెండ్ హైస్కూల్ విద్యార్థులు చదువుతోపాటు పలుక్రీడలలో రాణిస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీ య స్థాయిలలో ఎంపికై పాఠశాలకు, తల్లిదండ్రులకు, కర్లపాలెంకు మంచిపేరు ప్రతిష్ఠలు తీ సుకొస్తున్నారని ఎండి బొడ్డు సాయిమహేంద్రబాబు అన్నారు. హైవెండ్ హైస్కూల్ కు చెంది న ఆట్ల ధనుష్ రెడ్డి అండర్-14, అండర్-17లో పుట్టా సాయి హర్షవర్ధన్ రెడ్డి పల్నాడు జిల్లా లోని




కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 19వ తేదిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బేస్ బాల్ పోటీలు నిర్వహించగా ఉమ్మడి గుంటూరు జిల్లాజట్టుకు ఎంపికయ్యార న్నారు. నవంబరు 29 నుంచి డిసెంబరు 1వ తేది వరకు చిత్తూరు జిల్లా పలమనేరు లో జరి గే రాష్ట్ర స్థాయి పోటీలలో ఆట్ల ధనుష్ రెడ్డి, పుట్టా సాయిహర్షవర్ధన్రెడ్డిలు పాల్గొంటారని సాయి మహేంద్రబాబు వివరించారు. హైవెండ్ హైస్కూల్ ప్రాంగణంలో శుక్రవారం ఆట్లధనుష్ రెడ్డి పుట్టా సాయిహర్షవర్ధన్ రెడ్డి,పిఇటి వీరశేఖర్ ను పాఠశాల యాజమాన్యం, ఉ పాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఉదయ చంద్రరావు, డైరెక్టర్ చాందిని, అంజనేయప్రసాద్, వెంకటజ్యోతి,ఉపాధ్యాయులు రఫీ, షర్మిలబేగం, పరీదా జెరీనా తదితరులు అభినందించారు.

## సేవా స్ఫూర్తితో సాగిన ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల ప్రత్యేక శిబిరం




### సమాజాభివృద్ధికి విద్యార్థుల సంకల్పం... సేవా పథంలో విద్యార్థుల అడుగులు
### వి.జె డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు

**మంగళగిరి నవంబర్ 21 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

వి.జె డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ ఆధ్వర్యంలో ఆత్మకూరు గ్రామంలో నిర్వహించిన ఏడు రోజుల ప్రత్యేక శిబిరం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. శిబిరం చివరి రోజు విద్యార్థులు గ్రామంలోని ఇంటింటికి చేరుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు స్థితిని సర్వే ద్వారా పరిశీలించారు. ప్రజలకు చేరవలసిన సేవలు, పథకాలు సమర్థవంతంగా లబ్ధిదారులకు అందుతున్నాయా అనే అంశాలపై అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టారు.ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి. దివ్యతేజోమూర్తి మాట్లాడుతూ, "నిజమైన విద్య సేవలోనే ఉంది. గ్రామాల్లో పనిచేసే అనుభవం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, మానవ విలువల పెంపుకు దోహదం చేస్తుంది" అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. కళాశాల కార్యదర్శి & కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ మాట్లాడుతూ, "ఏడు రోజుల శిబిరం విద్యార్థుల్లో సమాజం పట్ల జాగ్రత్త, బాధ్యతను పెంపొందించింది. గ్రామంతో విద్యార్థులను అనుసంధానించే ప్రయత్నంలో ఈ శిబిరం విజయవంతమైంది" అని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నాదెళ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ గంజి లక్ష్మి, ప్రోగ్రాం అధికారులు శిఖ శంకర్, గోచిపాత సురేష్ బాబు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడల్లోనూ రాణించాలి





**మాచర్ల ఇంచార్జ్: నవంబర్ 21 ( లక్ష్యం న్యూస్)**

విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడల్లో రాణించి, తమ చదివిన విద్యాలయాలకు, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని పల్నాడు జిల్లా బి జోన్ సెక్రెటరీ, జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు అనిల్ అన్నారు. శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాలలో భాగంగా సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ, శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఇంటర్ స్థాయి వాలీబాల్ పోటీలు శ్రీ సత్యసాయి విద్యా విహార్ నందు గురువారం, శుక్రవారం రెండు రోజులపాటు జరిగాయి. పట్టణంలోని ఆరు పాఠశాలల మధ్య పోటీలు జరిగాయి. బాలుర హై స్కూల్ మొదటి స్థానం, సత్య సాయి విద్యా విహార్ రెండవ స్థానం, కిడ్స్ పాఠశాల మూడవ స్థానంలో నిలిచాయి. ఈ కార్యక్రమంలో సత్య సాయి ఎడ్యుకేషనల్ సెక్రటరీ అక్కినేని అనిల్, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు శ్రీ సత్యసాయి విద్యా విహార్ ప్రిన్సిపల్ వై రమాదేవి, వైస్ ప్రిన్సిపల్ మధురవాణి పాఠశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్యలంక లో విజయవంతమైన సాగర్ కవాచ్ ఆపరేషన్...

**బాపట్ల రూరల్ నవంబర్ 21( లక్ష్యం న్యూస్ )**




బాపట్ల మెరైన్ పోలీస్, సూర్యలంక పోలీస్ స్టేషన్ ఇండియన్ కోస్ట్ గార్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "సాగర్ కవచ్" ఆపరేషన్‌ను ఈ నెల 20,21తేదీలలో సూర్యలంక మెరైన్ పోలీస్ విజయవంతంగా పూర్తి చేశారు.శుక్రవారం ఎయిర్ ఫోర్స్ స్టేషన్, హరిత రిసార్ట్స్ మరియు బాపట్ల పాత బస్ స్టాండ్‌ల వద్ద డమ్మీ బాంబు ఆపరేషన్స్ చేసిన రెడ్ ఫోర్స్ సభ్యులను మెరైన్ పోలీస్ నియంత్రణలోకి తీసుకుని ఆపరేషన్ ని విజయవంతం గా పూర్తి చేశాం అని అన్నారు.ఈ ఆపరేషన్‌కు డీఎస్పీ జి. రామాంజనేయులు నోడల్ ఆఫీసర్‌గా, సి.ఐ. లక్ష్మారెడ్డి, బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాస రావు, ఎస్ఐలు నాగశివారెడ్డి, శ్రీనివాసరావు,సిబ్బంది పాల్గొన్నారు..

## చనిపోయిన వారి స్థానాల్లో వారసులకు అవకాశం ఇవ్వాలి



**గుంటూరు నవంబర్ 21 (లక్ష్యం న్యూస్ )**

గత అనేక సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా చనిపోయిన వారి పిల్లలకు ఉద్యోగం ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సౌకర్యాన్ని కార్మికులకఅందకుండా చేస్తుందని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ కార్యదర్శికోట మాలాద్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కనుకఈప్పటికైనా వెంటనే తగు చర్యలు తీసుకొని నగరపాలక సంస్థ అధికారులు, చనిపోయిన కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించి వారికుటుంబాలనుఆదుకోవాలన్నారు. అలాగే పక్కనున్న విజయవాడ నందు ఈ నెలలోనే చనిపోయిన వారి పిల్లలకు అవకాశం కల్పిస్తూ ఉద్యోగం ఇవ్వడమైనదని, కనుక గుంటూరు నగరంలో గతంలో లాగా చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. అలాగే విజయవాడ కార్మికులను తీసుకున్న జాబితానుఆదనపు కమిషనర్ ఓబులేసుకు అందజేయగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని మాల్యాద్రి చెప్పారు.వర్కర్స్ గ్రీవెన్స్ డే లో ఓబులేసు కు వినతి పత్రం అందించారు. వర్కర్స్ గ్రీవెన్స్ మూడు గంటల నుండి నాలుగు గంటల వరక నిర్వహిస్తున్నారని ఇది వర్కర్లకు సరైన సమయం కాదని కనుక గ్రీవెన్స్ ఉదయం 11 గంటల నుంచి ప్రారంభించాలని కోరారు. అలాగే చనిపోయిన ఆప్కాస్ మరియ పర్మనెంట్ కార్మికులకు చనిపోయిన రోజే మట్టి ఖర్చులు అందజేసే కార్యక్రమం కొనసాగించాలని కోరారు. ఈ మేరకు అడిషనల్ కమిషనర్ స్పందిస్తూ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని మాల్యాద్రి వివరించారు.

## ఆడబిడ్డల తక్షణ రక్షణ,న్యాయ,వైద్యసేవల కోసమే.. జెండర్ రీసోర్స్ సెంటర్ : ప్రత్తిపాటి

**నాదెండ్ల నవంబర్ 21 లక్ష్యం న్యూస్**









మండల కేంద్రంలో మహిళా సాధికారతలో భాగంగా ఏర్పాటుచేసిన జెండర్ రీసోర్స్ సెంటర్ ప్రారంభించి, డ్వాక్రా మహిళలకు రూ.89 లక్షల స్వయం సహాయక రుణాల చెక్కుల్ని, అంగన్వాడీ ప్రీ స్కూల్ కిట్లను మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పంపిణీ చేశారు.ఆడబిడ్డలకు తక్షణ రక్షణతో పాటు వైద్య, న్యాయసేలందించడంతో పాటు.. సంరక్షణా చర్యలతో కూడిన జెండర్ రీసోర్స్ కేంద్రాన్ని(ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రం) ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమని, మానసిక ఆందోళనతో కుంగుబాటుకు గురయ్యే వారికి కౌన్సిలింగ్ అందించడం మంచి ఆలోచనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన మెప్మా, డీ.ఆర్.డీ.ఏ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండర్ రిసోర్స్ సెంటర్ని ప్రారంభించి, బ్యాంక్ ఆఫ్ బరోడా నాదెండ్ల శాఖ నుంచి డ్వాక్రా మహిళలకు మంజూరైన రూ.89 లక్షల స్వయం సహాయక రుణాల చెక్కుల్ని పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులు..డ్వాక్రా మహిళల్ని ఉద్దేశించి మాట్లాడారు..డ్వాక్రా మహిళలతో పాటు, బయటి వారికి కూడా జెండర్ రీసోర్స్ సెంటర్ ఉచిత సేవలు అందిస్తుందని, నియోజకవర్గ మహిళలు ఈ సేవల్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యల్ని అధిగమించాలని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు మానసపుత్రికలైన డ్వాక్రా సంఘాలు ప్రపంచస్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందాయని, వాటి బలోపేతానికి ఆయన మరిన్ని చర్యలు తీసుకుంటున్నారని ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గంలో 1530 డ్వాక్రా సంఘాలున్నాయని, బ్యాంకు రుణాల చెల్లింపులో అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. డ్వాక్రా సంఘాలు, సభ్యులు తమపై బ్యాంకులకు ఉన్న నమ్మకాన్ని ఎల్లప్పుడూ కాపాడుకోవాలన్నారు. చిలకలూరిపేట మహిళా సంఘాలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేలా ఆడబిడ్డలు డ్వాక్రా సంఘాల్ని మరింత బలోపేతం చేయాలని ప్రత్తిపాటి సూచించారు. పల్నాడు జిల్లాకు 6 రీసోర్స్ సెంటర్స్ మంజూరైతే వాటిలో ఒకదాన్ని చిలకలూరిపేట నియోజకవర్గంలో ఏర్పాటయ్యేలా కృషిచేసిన వెలుగు ప్రాజెక్ట్ పీడీ ఝాన్సీరాణి కృషిని అందరూ అభినందించాలన్నారు. మహిళా రక్షణ, సాధికారత సేవల నిమిత్తం ఏర్పాటు చేసిన జెండర్ రీసోర్స్ సెంటర్ నిర్వహణకు వెలుగు ఝాన్సీరాణి కేంద్రప్రభుత్వం నుంచి రూ.5 లక్షల నిధులు మంజూరు చేయించడంపై ప్రత్తిపాటి ఆమెను, ఇతర సిబ్బందిని పేరుపేరునా అభినందించారు. కార్యక్రమం చివర్లో అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ప్రభుత్వం అందించే ప్రీ స్కూల్ కిట్లను సీడీపీవో శాంతకుమారితో కలిసి ప్రత్తిపాటి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు,సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, టీడీపీ నాయకులు, పీడీ ఝాన్సీ రాణి, సమైక్య అధ్యక్షురాలు రజనీ కుమారి, ఎంపీడీవో స్వరూపరాణి, ఎమ్మార్వో కుటుంబరావు, గ్రామ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం చేస్తాం

**గుంటూరు నవంబర్ 21 (లక్ష్యం న్యూస్)**

.తూర్పులో గూడు లేని వారందరికీ ఇళ్ల స్థలాలు, ఇల్లు అందిస్తామని ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం పొన్నూరు రోడ్లోని తన కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గం లోని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు .స్వయంగా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రజా అర్జీలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తూర్పు లోని దశాబ్దాలుగా నివసిస్తున్న పేదలందరికీ జీవో నెంబర్ 30 ద్వారా ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. అలాగే ఇళ్ల స్థలాలు లేని వారి కోసం ప్రత్యేకంగా గృహాలు నిర్మిస్తామని చెప్పారు. అలాగే నగరంలో తాగునీటి సమస్యలను, విద్యుత్తు సమస్యలను ,రోడ్ల సమస్యలను ,పారిశుద్ధ్య సమస్యలను, పరిష్కరిస్తామని చెప్పారు. పేదల అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పయనిస్తుందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రజా దర్బార్ యొక్క లక్ష్యమని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. ప్రజాసమస్యలను అధికారులతో కలిసి త్వరలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

## నేటి నుండి మంచినీటి సరఫరా పునరుద్ధరణ

**గుంటూరు నవంబర్ 21( లక్ష్యం న్యూస్)**

నగర కమిషనర్ శ్రీనివాసులు ప్రత్యేక పర్యవేక్షణలో తక్కెళ్ళపాడు వాటర్ వర్క్స్ పనులు, మరమ్మత్తులు ఒకరోజు ముందుగానే పూర్తయ్యాయి. తొలుత మూడు రోజులపాటు అంటే ,శనివారం వరకు మంచినీటి సరఫరా బందును అధికారులు ప్రకటించారు. మూడు రోజులపాటు మరమ్మతులు నిర్వహిస్తామని ,మంచినీటి సరఫరా నిలిచిపోతుందని ప్రకటించారు .అందుకు తగ్గట్టుగా ప్రజలను అప్రమత్తం చేశారు. అనుకున్నట్లుగా రెండు రోజులు ముందుగానే పనులు పూర్తి చేశారు. శుక్రవారం సాయంత్రానికి పాక్షికంగానూ ,శనివారం నుండి పూర్తిగా యధాతథంగా మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకున్నారు .నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఆయా పనులు జరిగే ప్రాంతానికి వెళ్లి పర్యవేక్షణ జరిపారు. మరమ్మతు పనులు సాధ్యమైనంత వరకు త్వరితంగా పూర్తిచేసేందుకు సహాయ సహకారాలు అందించారు. దాంతో ఒకరోజు ముందుగానే మంచినీటి సరఫరా పునరుద్ధరణ సాధ్యమైంది. మంచినీటి సరఫరా పునరుద్ధరణకు ప్రత్యేక చొరవ చూపిన నగర కమిషనర్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పైపులైన్ల మరమ్మత్తులను త్వరితంగా పూర్తి చేయాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండాచూడాలని కోరారు.

## రాష్ట్రస్థాయి నాటిక పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన టీచర్స్ ను సత్కరించిన మంత్రి నాదెండ్ల

**తెనాలి నవంబరు21(లక్ష్యం న్యూస్)**



స్టేట్ లెవెల్ టీచర్స్ కల్చరల్ కాంపిటీషన్స్ పల్నాడు జిల్లాలో జరిగిన నాటిక పోటీల్లో రేపేంటి నాటికకు రాష్ట్ర ప్రథమ బహుమతి తెనాలి ఉపాధ్యాయులు సాధించారు.శుక్రవారం ఏ పి టి ఎఫ్ తెనాలి శాఖ ఆధ్వర్యంలో మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా తెనాలి మున్సిపల్ ఉపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్, సోమరవుతూ శ్రీనివాసరావు,పాలపర్తి శ్రీనివాసరావు, వెలగా సుభాష్ చంద్రబోస్ లను దుశ్శాలువా, మొమెంటులతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ కళాకారులైన ఉపాధ్యాయులను ప్రశంసిస్తూ కళలకు కాణాచి అయిన మన తెనాలి పేరును ఇనుమడింప చేశారని శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చాంద్ బాషా, ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్ట జనార్దన్ రావులు పాల్గొన్నారు.

## స్వదార్ లో అన్నదానం



తెనాలి నవంబరు21(లక్ష్యంన్యూస్)
స్థానిక జెఎంజె స్వధార్ హోమ్ లో శుక్రవారం తెలుగు యువత నాయకులు కొడాలి విద్యాసాగర్ 39వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొల్లూరు శ్రీధర్, రావి సూర్యకిరణ్ తేజ, పసుపులేటి త్రిమూర్తి, తాడిబోయిన హరిప్రసాద్, గుమ్మడి ప్రసాద్, పాలడుగు ప్రణీత్,కిట్టు, యోగేంద్ర తదితరులు పాల్గొన్నారు.ద

## క్విజ్ పోటీలలో షేక్ మూజోమిల్ ప్రథమ స్థానం



**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 21 (లక్ష్యం న్యూస్)**

గ్రంథాలయం వారోత్సవాల భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీలలో పట్టణానికి చెందిన షేక్ మూజోమిల్ ప్రథమ స్థానం సాధించినట్లు గ్రంథాలయం నిర్వకురాలు జెర్సీ తెలిపారు. శుక్రవారం గ్రంథాలయం అధికారి జెర్సీ మాట్లాడుతూ వారోత్సవాలు పురస్కరించుకొని వారం రోజులు పాటు నిర్వహించిన. విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసినట్టు తెలిపారు విద్యార్థి షేక్ మోజో మిల్ క్విజ్ పోటీలలో మొదట స్థానాన్ని సాధించటం సంతోషకరమన్నారు అనంతరం విద్యార్థి మోజో మిల్ మున్సిపల్ చైర్మన్ షేక్ మదర్ సాహెబ్. కమిషనర్ డి వేణుబాబు. పోలిశెట్టి పుల్లారావు. మాచర్ల వాసు. ఘనంగా అభినందించారు.

## చిలకలూరిపేట పట్టణం,యడ్లపాడు లో కరెంట్ కట్ చేసే ఏరియాలు..



**చిలకలూరిపేట నవంబర్ 21 లక్ష్యం న్యూస్**

శనివారము లైన్ల మరమ్మత్తులు, ఫీడర్ మరమ్మత్తుల కారణముగా పట్టణంలోని మార్కెట్ బజార్ , కేబి రోడ్, కళామందిర్ సెంటర్, పెదనందిపాడు రోడ్డు , ముద్దన రమేష్ బాబు హాస్పటల్ రోడ్డుప్రాంతములకు ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ పడుతుందని, అలాగే యడ్లపాడు మండలం లోని యడ్లపాడు, జాలాది,జగ్గాపురం, మైదవోలు, సంఘం గోపాలపురం, కారుచోల, ఉప్పరపాలెం, గుత్తావారిపాలెం గ్రామములకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా చిలకలూరిపేట విద్యుత్ శాఖ డి ఈ ఈ ఆర్ అశోక్ కుమార్ కోరారు.

# 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు సభ

**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 21 ( లక్ష్యం న్యూస్)**
గ్రంధాలయం శాఖ మాచర్ల నందు 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు సభలు అట్టహాసంగా గ్రంధాలయ ఇంచార్జి మాచర్ల మెర్సి గారి అధ్వర్యంలో ఘనంగా జరిగాయి.నవంబర్ 14 నుండి 20 వ తేదీ వరకు జరిగిన కార్యక్రమాలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వివిధ రకముల స్కూల్ విధ్యార్ధిని, విద్యార్ధులకు మాచర్ల మున్సిపల్ కమీషనర్ వేణు బాబు. మరియు మునిసిపల్ చైర్మన్ షేక్ మదర్ సాహెబ్. చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భముగా కమీషనర్ మాట్లాడుతూ చిరిగిన చొక్క అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో అని జాతి పిత మహాత్మ మాటలను తెలియజేయడం జరిగినది. అదే విధముగా విద్యార్ధులు పోట పోటీ పరీక్షలలో రాణించడానికి కావలసిన వివిధ రకముల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని, వాటిని సద్వినియోగ పరచుకోవాలని అభివృద్ధి కమిటీ సభ్యులు గాదె కిరీటి రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమములో గణేష , మాచర్ల వాసు, మాచర్ల సుందరరావు, పుల్లారావు ఉపాధ్యాయులు, అయేషా సుల్తానా, శ్రీనివాసరావు, స్వరూప మొదలైన వారు పాల్గొనడం జరిగినది. ఎక్కువ సంఖ్యలో విద్యార్ధుల



తల్లిదండ్రులు, విద్యార్ధులు , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గ్రంధాలయ అధికారిణి మాచర్ల మెర్సి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ వందన సమర్పణ చేయడం జరిగినది.

# దక్షిణలో విస్తృతంగా బూత్, వార్డు కమిటీలనియమకాలు

**– పనిచేసే వారికే ప్రాధాన్యత వార్డు అధ్యక్షులతో సమావేశాల్లో పాల్గొంటున్న:: వాసుపల్లి గణేష్ కుమార్**

**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి నవంబర్ 21:**
దక్షిణ నియోజకవర్గంలో 14 వార్డులకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాల మేరకు బూత్, వార్డు, అనుబంధ కమిటీ ల నియామకాలు విస్తృతంగా జరుగుతున్నాయి. ఇప్పటికే పలు వార్డులలో కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి పనిచేసే వారికి ప్రాధాన్యత కల్పిస్తూ నియామకాల నివేదికను సిద్ధం చేస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం 31 వార్డ్ బాపుఆనంద్, 42వ వార్డు అధ్యక్షుడు బిశెట్టి ప్రసాద్ లతో ఆయా కార్యాలయాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నియామకాలు సిద్ధం చేసిన దొడ్డి బాపు ఆనంద్ మరియు బిశెట్టి ప్రసాద్ వాసుపల్లి గణేష్ కుమార్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ కమిటీ నియామకాల్లో కష్టపడే వారికి మాత్రమే ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. పార్టీ బలోపేతానికి, మళ్లీ అధికారంలో తీసుకువచ్చేందుకు సంస్థాగతంగా బలపడాలన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలుపు వైసిపి కైవసం చేసుకోనున్నదని వాసుపల్లి గణేష్ కుమార్ జోష్యం చెప్పారు. కూటమి ప్రభుత్వం పై ఇప్పటికే ప్రజలు వ్యతిరేకత కనబరుస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోయారన్నారు. నాడు జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని అటకెక్కించారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ దొడ్డి రామానంద్, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్,31 వ వార్డు, 42వ వార్డు ల సీనియర్ నాయకులు, మహిళా నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రోటరీ పోటీల్లో 'ఓ బులేశునిపల్లె' సత్తా

**– వ్యాసరచన, క్విజ్‌ల లో బహుమతుల పంట..**
**– విజేతలను అభినందించిన హెచ్ఎం, ఉపాధ్యాయులు**

**మాచర్ల నవంబర్ 21 (లక్ష్యం న్యూస్):**
రోటరీ క్లబ్ వారోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీల్లో దుర్గి మండలం ఓబులేశునిపల్లెకు చెందిన శ్రీ కోట సైదయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. విద్యార్థులు చదువుతో పాటు



ఇతర పోటీల్లోనూ రాణించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బహుమతులు గెలుచుకున్నారని ఆయన తెలిపారు. విజేతలుగా నిలిచిన పల్లె సంతోష్ రెడ్డి, రాకేష్, మేఘన, అరుణ్ తేజ, మల్లేశ్వరలను శుక్రవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.

# ఇంద్రకీలాద్రి పై కార్తీక మాసం పూర్ణాహుతి వైభవంగా ముగింపు.





**ఇంద్రకీలాద్రి,నవంబర్ 21 ( లక్ష్యం న్యూస్)**
విజయవాడ, ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఆలయ హెూమశాలలోహెూమశాలలో పూర్ణాహుతితో వైభవంగా ముగించడం జరిగింది. ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో నెలరోజులపాటు జరిగిన పవిత్ర కార్తీక మాస ఉత్సవాలు నేడు వైభవంగా ముగిశాయి. కార్తీక మాసం చివరి రోజు కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**కార్యక్రమ వివరాలు:**
ఆలయ ప్రాంగణంలోని శివాలయం వద్ద గల పాత యాగశాలలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఆలయ స్థానాచార్యులు శ్రీ వి. శివ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ శ్రీ బొర్రా రాధాకృష్ణ(గాంధీ),కార్యనిర్వహణాధికారి వి.కె.శీనా నాయక్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అలాగే, పలువురు ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రీ బడేటి ధర్మారావు, శ్రీ పెనుమత్స రాఘవరాజు, ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ వెలగపూడి శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**(మొదటిపేజీ తరువాయి**
గుంటూరు, నవంబర్ 21 (లక్ష్యం న్యూస్) : డ్రగ్స్ అని తెలిసి, అలవాటు లేకపోయిన సరఫరా చేస్తే డబ్బులు వస్తాయని ఆశతో చేసిన పనికి అరెస్టైన ఇద్దరు వ్యక్తులు. మాదక ద్రవ్యాలను వినియోగించడం, విక్రయించడం, సరఫరా చేయడం చట్టరీత్యా నేరం.అటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సౌత్ డిఎస్పీ శ్రీమతి భానోదయ హెచ్చరించారు.
నల్లపాడు పోలీస్ స్టేషన్ లి శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలోఎం. డి. ఎం. ఏ. డ్రగ్ సరఫరా కేసుకి సంబంధించి వివరాలు వెల్లడించిన సౌత్ డిఎస్పీ శ్రీమతి భానోదయ , పాల్గొన్న నల్లపాడు సీఐ వంశీధర్ .
ఈ సందర్భంగా డీఎస్పీ గారు మాట్లాడుతూ.. 20తేదీ మధ్యాహ్నం సుమారు 11:30 గంట సమయంలో నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని అంకిరెడ్డి పాలెం గ్రామము, వై - జంక్షన్ సమీపంలో %వీణహీూ% అనే మత్తు పదార్థాన్ని సరఫరా చేస్తున్నారు అని ఈగల్ టీం వారి ద్వారా నల్లపాడు సీఐ వంశీధర్ గారికి రాబడిన సమాచారం మేరకు ఎస్సై మహేష్ కుమార్ మరియు సిబ్బందిని సదరు ప్రదేశంలో నిఘా పెట్టి, డ్రగ్ సరఫరా చేస్తున్న వ్యక్తులను పట్టుకోమని ఇచ్చిన ఆదేశాల మేరకు, వారు నిఘా పెట్టి డ్రగ్ సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా వారు
(1).విశాల్ సింగ్ చౌహాన్ %ం/శీ% నానుసింగ్ చౌహాన్, వయస్సు 22 సం.లు, 9 మాత శ్రీనివాస్, రేణుక గుడి వద్ద, దొడ్డ బొమ్మ సాంద్ర, బెంగుళూరు నార్త్ మరియు (2).బత్తుల శ్రీనివాస్ %ం/శీ% రాంబాబు, వయస్సు 23 స%శీ%.లు, నల్లకుంట, 8/2 వ లైన్, గుంటూరు రూరల్ అని తెలిసినది.ఈ ఘటనకు సంబంధించి %ఖీ×= చీశీ
జతీ.చీశీ.1220/2025,
ఖ/రావఎ 8(ఎ ) తీ/ష 21 (ఎ ) చీణూూ-చూాష్% కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.
ఈ దర్యాప్తులో పైన తెలిపిన నిందితుడు విశాల్ సింగ్ చౌహాన్ అను అతడు బెంగులురుకు చెందిన సంజయ్ అను అతడికి పరిచయస్తుడు అయి ఉండి సంజయ్ డ్రగ్స్ అమ్ముతున్నట్లు, అతడి వద్దకు చాలామంది వచ్చి డ్రగ్స్ కొనుక్కొని వెళ్తుండగా సంజయ్ వద్ద వద్ద గుంటూరుకు చెందిన ఖాజా అనే అతడు కూడా డ్రగ్స్ గతంలో తీసుకున్నట్లు, అయితే సంజయ్ అనే అతడు గుంటూరుకు చెందిన ఖాజా అను అతడికి డ్రగ్స్ పంపించే నిమిత్తం తన స్నేహితుడు అయిన విశాల్ సింగ్ చౌహాన్ అను అతడిని 2000/- రూపాయలు ఇచ్చే విధంగా మాట్లాడుకొని 11 గ్రాముల %వీణహీూ% అను పేరు గల డ్రగ్ ఇచ్చి పంపగా సదరు విశాల్ సింగ్ అనే అతడు తను సరఫరా చేస్తుంది డ్రగ్స్ అని తెలిసి కూడా, సరఫరా చేయుటకు అంగీకరించి 19 న తేదిన రాత్రి బెంగుళూరు నుండి బయలుదేరి 20 న తేదిన %అష్ట%-16 సర్వీస్ రోడ్డు వై జంక్షన్ అంకిరెడ్డిపాలెం వద్ద బస్ దిగి ఖాజా తాలూకు మనిషి కోసం చూస్తుండగా ఖాజా మరియు అతని స్నేహితుడు విజయ్ సాగర్ ఏ విజయ్ అను వారు ఖాజా దగ్గర డ్రైవర్ గా పని చేసే బత్తుల శ్రీనివాస్ అనే అతడికి చెప్పి విశాల్ సింగ్ అను అతడిని తీసుకొని రమ్మని పంపగా సదరు శ్రీనివాస్, విశాల్ సింగ్ అను అతడిని వై జంక్షన్ దగ్గరలో కలవగా ఇద్దరు కలిసి ఖాజా మరియు విజయ్ సాగర్ ఏ విజయ్ లను కలవడానికి వెళ్తుండగా,పోలీస్ వారికి వచ్చిన సమాచారం వారిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.ఈ కేసులో బెంగళూరు నుండి డ్రగ్స్ పంపించిన సంజయ్ అనే వ్యక్తిని, ఇక్కడ గుంటూరులో ఆ డ్రగ్స్ తీసుకోవడానికి తన డ్రైవర్ ను పంపించిన ఖాజా మరియు అతని స్నేహితుడైన విజయ్ సాగర్ అనే ఇద్దరు వ్యక్తులపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ డిఎస్పీ తెలిపారు.
గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలన కొరకు పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశామని, గంజాయి, ఎవరైనా గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, సరఫరా వంటి కార్యకలాపాల్లో పాల్గొంటే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు.

# ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

–అన్నదానం, కేక్ కటింగ్ కార్యక్రమాలు
ముఖ్యఅతిథిగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మాజీ మెంబర్ షేక్ మస్తాన్ వలి











**చిలకలూరిపేట నవంబర్ 21 లక్ష్యం న్యూస్**
ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు, పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్ పుట్టినరోజు పురస్కరించుకొని పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

**ప్రశాంతి వృద్ధాశ్రమంలో అన్నదానం**
ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రశాంతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మాజీ మెంబర్ షేక్ మస్తాన్ వలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అడపా అశోక్ కుమార్ ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని తెలిపారు.

**ప్రెస్ క్లబ్ కార్యాలయంలో కేక్ కటింగ్ ముఖ్యఅతిథిగా ఎన్ వి ఎస్ ప్రసాద్ (వార్త)**
నరసరావుపేట సెంటర్లోని ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట కార్యాలయంలో క్లబ్ సభ్యులు అడపా అశోక్ కుమార్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ కట్ చేశారు. అనంతరం క్లబ్ సభ్యులందరూ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేసి, కేకు తినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్వీఎస్ ప్రసాద్ (వార్త)పాల్గొనిపుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

**ఎలక్ట్రానిక్ మీడియా ఐ న్యూస్ ఆలపాటి ఆంజనేయులు ఆధ్వర్యంలో వేడుకలు**
ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఐ న్యూస్ ఆలపాటి ఆంజనేయులు కార్యాలయంలో అడపా అశోక్ కుమార్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను అడపా అశోక్ కుమార్ కట్ చేశారు. ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరూ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

**మేడూరి ఆంజనేయులు కార్యాలయంలో**
ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యులు మేడూరి ఆంజనేయులు కార్యాలయంలో అధ్యక్షులు అశోక్ కుమార్ పుట్టినరోజు ను పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అడపా అశోక్ కుమార్ కేక్ కట్ చేసి అందరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులందరూ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకల్లో పలువురు పాత్రికేయులు, క్లబ్ సభ్యులు పాల్గొని అడపా అశోక్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రటరీ షేక్ ధరియావలి, ఏపీయూడబ్ల్యూజే మాజీ కౌన్సిల్ మెంబర్ షేక్ మస్తాన్ వలి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వార్త ప్రసాద్,ఆలపాటి ఆంజనేయాలు,తోట మల్లిఖార్జున రావు,సత్యం ,సయ్యద్ సిద్ధిక్, గూడూరి సుబ్బు,దీవి దాసు, మేడూరి ఆంజనేయాలు, మురుకుట్ల శ్రీధర్ కుమార్(బుజ్జి),సి సి. సుభాని. కోచర్ల చందు, రావిపాటి రాజా. కే.రమేష్.ఎన్ .శ్రీకాంత్ .కొనికి సాంబశివరావు.మనోహర్,సుందర బాబు, ప్రసాదు, యాసం రవి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే సర్వస్వంగా ప్రసాద్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివి : ప్రత్తిపాటి







**–గొట్టిపాడులో ప్రభుత్వ భూమిలో రూ.9లక్షలతో సొంత నిధులతో సర్వేయర్ ప్రసాద్ నిర్మించిన పోస్ట్ ఆఫీస్ భవనం ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట నవంబర్ 21 లక్ష్యం న్యూస్**
మండలం లోని గొట్టిపాడు గ్రామం లో సర్వేయర్ యద్దనపూడి ప్రసాద్ తన సొంతనిధులతో నిర్మించి ప్రభుత్వానికి అప్పగించిన పోస్ట్ ఆఫీస్ భవనాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి, ప్రజాసేవే పరమావధిగా ప్రసాద్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో గ్రామస్తులకు మేలు చేయాలనే సదుద్దేశంతో ప్రసాద్ భవనాన్ని నిర్మించడాన్ని ప్రత్తిపాటి అభినందించారు. భవన నిర్మాణానికి అవసరమైన రూ.9 లక్షల్ని ప్రసాద్ ఒక్కడే వెచ్చించడం నిజంగా గ్రామస్తులు గర్వించాల్సిన విషయమన్నారు. అదేవిధంగా గ్రామంలోని హిందూ మరియు క్రైస్తవ శ్మశానవాటికల్లో రూ.1.20 లక్షల వ్యయంతో యద్దనపూడి ప్రసాద్, మరియు లావు ప్రసాద్ సంయుక్తంగా బోర్, స్నానపు షవర్లు ఏర్పాటు చేయడంపై ప్రత్తిపాటి హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, తాళ్లూరి సాంబశివరావు, నాగభైరు ఆంజనేయులు, ఈవూరి బ్రహ్మానందం, నాగభైరు శివరాం , కొత్త మోహనరావు, దండా శ్రీనివాసరావు, ధూళిపాళ్ల శ్రీనివాసరావు , శివప్రసాద్, గ్రామ నాయకులు తదితరులున్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO

# 29వ వార్డులో ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ



**మంగళగిరి నవంబర్ 21 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మంగళగిరి 29వ వార్డులోని టిప్పర్లబజార్‌కు చెందిన యూసుఫ్ బేగ్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 25,000 వేల విలువైన చెక్కును టీడీపీ నాయకులు శుక్రవారం లబ్ధిదారునికి అందజేశారు. చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, గుంటూరు జిల్లా మైనార్టీ సెల్ సెక్రెటరీ షేక్ ఫిరోజ్ (ఖాదర్ వలీ), 29వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు బేతాళ కాంతారావు, షేక్ ఈసుబ్, తుమ్మల చెరువు రవి, చరణ్ పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం లో భాగంగా ఎయిర్టెల్ షోరూం ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలు




**మంగళగిరి నవంబర్ 21 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలో సృజనాత్మకతకు వేదికగా డ్రాయింగ్ పోటీలు ఘనంగా నిర్వహించారు. సీపీఐ పార్టీ కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఎయిర్టెల్ షోరూంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు భారీగా హాజరయ్యారు. చిన్నారుల్లోని కళాత్మక ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో బాలలు వివిధ సామాజిక అంశాలు, జాతీయ నేతలు, ప్రకృతి దృశ్యాలపై తమ ఆలోచనలను రంగుల్లో ఆవిష్కరించారు..పోటీల అనంతరం ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి విజేతలకు బహుమతులు, అభినందన పత్రాలను నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎయిర్టెల్ షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి, పోటీ ప్రపంచంలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. చిన్నారుల కళా ప్రదర్శన ఆకట్టుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయేషా, చూరిష్మా,ఎయిర్టెల్ షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలతోనే శారీరక దృఢత్వం

- వాలీబాల్ విజేతగా జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల
- ఆకట్టుకున్న ఇంటర్ స్కూల్ పోటీలు



**మాచర్ల, నవంబర్ 21 లక్ష్యం న్యూస్**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ 'బి' జోన్ సెక్రటరీ, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు అనిల్ ఆకాంక్షించారు. శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక శ్రీ సత్యసాయి విద్యా విహార్ పాఠశాలలో సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ, సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురు, శుక్రవారాల్లో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పట్టణంలోని ఆరు పాఠశాలల మధ్య జరిగిన ఈ పోటీలు హోరాహోరీగా సాగాయి. ఫైనల్స్‌లో ప్రతిభ కనబరిచిన స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ఆతిథ్య శ్రీ సత్యసాయి విద్యా విహార్ పాఠశాల ద్వితీయ స్థానం, కిడ్స్ (KIDS) పాఠశాల తృతీయ స్థానం కైవసం చేసుకున్నాయి. విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ అక్కినేని అనిల్, సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపల్ వై.రమాదేవి, వైస్ ప్రిన్సిపల్ మధురవాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## నేడు అతిరథ మహారధులతో కోడిపోరు



**కారంపూడి : నవంబర్ 21 ( లక్ష్యం న్యూస్ )**
వీరుల మహోత్సవాల్లో భాగంగా పలనాటి యుద్ధానికి దారి తీసిన కీలక ఘట్టం కోడిపోరు ఉత్సవంలో పాల్గొన్నందుకు శనివారం అతిరథ మహారధులు తరలివస్తున్నారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు లు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. విచ్చేస్తున్న అతిథులకు ఉదయం 11 గంటలకు స్థానిక చింతపల్లి అడ్డరోడ్డు నుంచి కూటమి పార్టీల శ్రేణులు ఘన స్వాగతం పలుకుతాయి. అనంతరం సాంప్రదాయబద్ధంగా నిర్వహించే కోడిపోరు మీరు పాల్గొంటారని కమిటీ సభ్యులు తెలిపారు.

# గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా పారేపల్లి మహేష్

మంగళగిరి నవంబర్ 21 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి) గుంటూరు జిల్లా నూతన స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా పారేపల్లి మహేష్‌ను రాష్ట్ర స్వర్ణకార సంఘం నియమించింది. ప్రధాన కార్యదర్శిగా షేక్ హీదాయతుల, కోశాధికారిగా వేములూరి వెంకట సాయి కృష్ణలకు బాధ్యతలు అప్పగించారు. నూతన కమిటీ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వేణుమాధవ్ మాట్లాడుతూ గతంలో కూడా జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన మహేష్‌కు మరోసారి అవకాశం ఇవ్వడం రాష్ట్ర సంఘం తీసుకున్న సానుకూల నిర్ణయమన్నారు. స్వర్ణకారుల అభ్యున్నతికి కొత్త కమిటీ అండదండలుగా పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చొరవతో స్వర్ణకారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర సంఘం తరఫున ఆయన అభినందనలు తెలిపారు. కార్పొరేషన్‌కు పాలకవర్గం ఏర్పాటు చేసి, నిధులు కేటాయింపుపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణకార సంఘాలకు చెందిన పలువురు



ముఖ్య నాయకులు హాజరయ్యారు.

# నాయకత్వ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తే జీవితంలో రాణించగలరు: కలెక్టర్ వినోద్ కుమార్.







**బాపట్ల నవంబర్ 21(లక్ష్యం న్యూస్)**
నాయకత్వం, నిర్వహణ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తేనే జీవితంలో రాణించగలం, విజయాలు సొంతమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి కార్యక్రమం శుక్రవారం స్థానిక వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది. ప్రజలకు విశేషంగా సేవలు అందించడానికే ఐఏఎస్ అధికారిగా పని చేయడం గొప్ప భాగ్యంగా భావిస్తున్నానని కలెక్టర్ చెప్పారు. నా జీవితంలో ఇది చాలా ఉత్తమమైన ఘట్టం. ప్రజలకు ఏ విధంగా సహాయం చేయాలి, వారికి ఏం చేస్తే మేలు జరుగుతుందో... భిన్నంగా ఆలోచించే తత్వంతో ముందుకు వెళ్తున్నాను. క్లిష్టమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు మనం తీసుకునే నిర్ణయాలపైనే విజయం ఆధారపడి ఉంటుందనే విషయాలు తెలుసుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా ఎదగడానికి ముందు క్రమశిక్షణ, నాయకత్వం, సమయస్ఫూర్తితో నిర్ణయాలు తీసుకోవడం విజయానికి పునాదులు లాంటివన్నారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, బృందంతో కలిసి పనిచేయడం నేర్చుకోవాలన్నారు. అప్పుడే నాయకత్వ లక్షణాలు మరింతగా పెంపొందుతాయన్నారు. ఏ రంగంలోనైనా మీరు ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నప్పుడు విజయం సిద్ధిస్తే దానిని బృందానికి ఆపాదించాలన్నారు. అపజయం ఎదురైతే దానికి తానే బాధ్యత తీసుకోవాలన్నారు. మున్ముందు అలాంటి లోపాలు జరగకుండా చక్కని ప్రణాళిక, వ్యవహార శైలితో ముందుకు వెళ్తేనే మంచి నాయకులుగా ఎదగడం సాధ్యపడుతుందన్నారు. మీ లక్ష్య సాధనలో ముఖ్యమైన కార్యకలాపాలు స్వయంగా చేపట్టాలి, మిగిలినవి మీ తదుపరి ఉన్న వారికి ఆ బాధ్యతను అప్పగించినప్పుడే సమాజంలో మంచి నాయకుడిగా ఎదగవచ్చన్నారు. బాధ్యతగా వ్యవహరించడం ప్రాధాన్యత అంశమని, మీ ముందున్న పనిలో ఫలితం కచ్చితంగా విజయమే లక్ష్యంగా ఉండాలన్నారు. మీ ఆలోచనలు భిన్నమైన విధానంలో ఉండాలంటూ విద్యార్థులలో స్ఫూర్తి నింపారు.

**ఓ ఘటం ఎంతో బాధ కలిగించింది.**

సమాజానికి నా వంతు కృషి చేయాలి, ప్రజలకు సేవ చేయాలనే అంకిత భావంతో ముందుకు వెళుతున్నానని కలెక్టర్ వినోద్ కుమార్ తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. దాదాపు ఒక గంట పాటు విద్యార్థులతో ప్రశ్నోత్తరాలతో ముచ్చటించారు. మొదట శాస్త్రవేత్తను కావాలనుకున్నా... వైద్యుడిగా పట్టభద్రుడనై... తర్వాత ఐఏఎస్ అధికారిగా నిలిచాను. చదువులో 94 శాతం ఉత్తీర్ణతతో ముందుకు వెళ్లాను. ఇంటర్మీడియట్ బయాలజీలో 99.9 మార్కులు సాధించి భారత దేశంలోనే అగ్రస్థానంలో నిలిచి బంగారు పతకం, అవార్డు, రూ.20వేల నగదు బహుమతి సాధించాను. ఇంటర్మీడియట్లో 97శాతం మార్కులు వచ్చాయి. మెడికల్ సీట్ కొరకు పరీక్ష రాస్తే దేశంలో 80 ర్యాంక్ సాధించి కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని వాణి విలాస్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ వైద్య కళాశాలలో సీటు సంపాదించి గైనకాలజిస్ట్ గా పట్టభద్రుడనయ్యాను. అదే కళాశాలలో నెల రోజులు ఇంటర్న్ షిప్ (తాత్కాలిక ఉద్యోగం)లో వైద్యుడిగా పనిచేస్తూ కేవలం 20 రోజుల్లోనే 97 కాన్పులు సమర్థంగా చేయగలిగాను. ప్రజలకు మంచి సేవలు అందించాలని ఎంతో ఆసక్తితో ఉద్యోగంలో చేరితే మారుమూల గ్రామీణ ప్రాంతంలో పోస్టింగ్ ఇచ్చారు. నాకు సామర్థ్యం ఉన్నప్పటికీ నెల రోజులు ఎలాంటి ఆపరేషన్లు చేయకుండా ఉండడమే నాకు చాలా బాధ కలిగించింది. వెంటనే సివిల్స్ కు సిద్ధమయ్యాను. తొలి ప్రయత్నంలోనే ఐఏఎస్ సాధించాను. నెల్లూరు జిల్లా సంయుక్త కలెక్టర్ గా విధులు నిర్వహిస్తుండగా కోవిడ్ సమయంలో 200 మంది వైద్యులను రిక్రూట్ చేయడం నాకు ఎంతో సంతోషం కలిగింది. ఎంతో అందమైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పనిచేయడం నాకు ఓ బంగారు అవకాశంగా భావిస్తున్నాను. ప్రకృతిలో సహజ వనరులు ఉన్న బాపట్లలో పనిచేయడం నాకేంతో ఆనందంగా ఉంది. నాకు చాలా పెద్ద కుటుంబం ఉంది... అది బాపట్ల జిల్లా కావడం గొప్ప భాగ్యమేనన్నారు. ప్రజలకు ఏం చేయాలి, ఎలాంటి సేవలు కావాలని ప్రజలు కోరుకుంటున్నారో... నేనెలా వారికి మేలు చేయాలో, మంచి సేవలందించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నానన్నారు. క్రమశిక్షణ, చిత్తశుద్ధి, నిబద్ధతకు మారుపేరుగా ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాల నిలిచిందని కలెక్టర్ చెప్పారు. స్వాతంత్రానికి ముందే నెలకొల్పి, దేశంలోనే ఎంతో ప్రాచుర్యం పొందిన ఇలాంటి చారిత్రాత్మకమైన కళాశాలలో విద్యార్థులతో మాట్లాడటం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు.

1. జీవితంలో ఎదగడానికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని కేరళ విద్యార్థిని కి కలెక్టర్ సమాధానమిచ్చారు. క్రమశిక్షణ జీవితంలో ఒక వస్తువులాంటది, సూక్ష్మ ప్రణాళిక లేకపోతే మంచి భవిష్యత్తుకు ఎన్నో వందల తప్పులు నిరోధకంగా మారే అవకాశం ఉందన్నారు.
2. రమ్య,... ఐఏఎస్ అధికారి అవడానికి మీరు ఎంత సమయం కేటాయించారు. నేను ఐఏఎస్ అధికారి కావాలని కోరిక ఉంది. ఎలా చదవాలి?.

కలెక్టర్ సమాధానం... దేశం, రాష్ట్రాన్ని ప్రకృతిని ప్రేమించడం అలవాడాలి. ప్రజలకు ఎలా నా సేవలు అందించాలని ఆలోచన ఉండాలి. కుటుంబ సభ్యులు, అధ్యాపకుల మాటలే మనకు స్ఫూర్తి నింపుతాయి. మొదట వారి ఆలోచనలు సూచనలు గ్రహించడం ముఖ్యం. అన్ని సబ్జెక్టులులో పట్టు సాధించడం, ప్రతిరోజు పత్రికలు చదవడం అలవాటుగా మారాలన్నారు. పోటీ పరీక్షలలో హాజరై మన సామర్థ్యాన్ని నిరంతరం మెరుగుపరచుకోవాలి. కనీసం 8 గంటలు ఏకాగ్రతతో చదవడం మీ జీవితంలో లక్ష్యం కావాలి. అప్పుడే ఐఏఎస్ కు బాలు పడతాయి.

3. వైష్ణవి,.... ఐఏఎస్ విజయం సాధించడం ఎలా అవిలైంది.. అందులోనూ మీకు కష్టమైన ప్రశ్న ఏమిటి?.

కలెక్టర్ సమాధానం,... ప్రభుత్వ ఉద్యోగానికి లక్షల మంది పోటీపడతారు. ఐఏఎస్ అధికారి కావాలంటే కేవలం దేశానికి కేవలం 25 సీట్లే ఉంటాయి. మన కోరిక, లక్ష్యం గొప్పగా ఉండాలి. అది నిజం కావడానికి దృఢ సంకల్పంతో చదవాలి. నిబంధత, నిక్కచ్చిగా ఐఏఎస్ సీటు సాధించడం జీవితానికి ఒక లక్ష్యం ఒకే ఆలోచన ఉండాలి. ఐఏఎస్ పూర్తయ్యాక 201 మార్కులు సాధించి ఐఏఎస్ అధికారిగా దేశంలోనే నాలుగు స్థానంలో నిలిచానని తన అనుభవాలను పంచుకున్నారు.

4.లక్ష్మీ అపర్ణ,... అయ్యే ఎస్ కావాలని మీ లక్ష్యం ఎందుకు ఎంచుకున్నారు?.

కలెక్టర్ సమాధానం,... ప్రజలకు మంచి సేవ చేయాలని ఐఏఎస్ అధికారిని కావాలనుకున్నాను. లక్ష్యం స్పష్టంగా ఉంది అందుకే జీవితంలో ఎదురయ్యే పరిస్థితులన్నీ పాజిటివ్ గానే తీసుకున్నాను. ఎక్కడ పని చేసిన పాజిటివ్ ఆలోచనలతోనే ముందుకు సాగాలి. మనం తీసుకునే నిర్ణయాలు చాలా ముఖ్యం. అవే మన ఉన్నతమైన జీవితాన్ని తీర్చిదిద్దుతాయి.

కిరణ్ కాకినాడ,.... ప్రజల అధికారిగా ఎదగాలంటే ఏం చేయాలి. మీ దృష్టిలో ఏది గొప్పగా భావిస్తున్నారు?.

కలెక్టర్ సమాధానం,... ఏ రంగంలోనైనా నాయకుడిగా ఎదగడం చాలా ముఖ్యం. మనం తీసుకునే నిర్ణయాలు నాయకుడుగా సమాజంలో నిలబడుతుంది. ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నప్పుడు, విజయం సిద్ధిస్తే దానిని బృందానికి ఆపాదించాలి. అపజయం ఎదురైతే దానికి తాను బాధ్యత తీసుకోవాలి. ఇలాంటి వ్యవహార శైలి తోనే నాయకులుగా ఎదగడం సాధ్యపడుతుంది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి ప్రసన్నారాణి, అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాపు జేఏసీ, ఆధ్వర్యంలో 23న జరిగే వన సమారాధనకు తరలి రావాలి

**కాపు జేఏసీ నేతల పిలుపు**
**కాపుల వన సమారాధన ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ**
**మంగళగిరి నవంబర్ 21 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
కాపు జేఏసీ, కాపు జాగృతి ఆధ్వర్యంలో వడ్డేశ్వరం పరిధి గుంటూరు కాలువ గట్టు రోడ్డు నందు గల బాంబుల నాయుడు తోట నందు ఈ నెల 23 వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు జరిగే కాపు వారి కార్తీక మాస వన భోజన మహోత్సవానికి నియోజకవర్గ, రాష్ట్ర వ్యాప్తంగా కాపులంతా తరలి రావాలని కాపు జేఏసీ నేతలు పిలుపు నిచ్చారు. మంగళగిరిలోని ప్రెస్ క్లబ్ నందు కాపు జేఏసీ, కాపు జాగృతి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్న రాజేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా కాపులంతా ఐక్యంగా ఈ నెల 23 న వడ్డేశ్వరంలో జరిగే వన భోజన మహోత్సవానికి తరలి రావాలని పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తను అయిన తన శ్రమను గుర్తించి ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని కేటాయించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ శంకరశెట్టి పిచ్చయ్య మాట్లాడుతూ, తాను టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్నానని తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేస్తే పదవులు వాటంతట అవే వరిస్తాయని స్పష్టం చేశారు. కాపు జేఏసీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్న రాజేష్ మాట్లాడుతూ, కాపు జేఏసీ కాపు జాగృతి అధ్యక్షులు చందు జనార్ధన్ ఆధ్వర్యంలో ఈ నెల 23 వ తేదీన వడ్డేశ్వరంలో జరిగే కాపుల వన సమారాధన కార్యక్రమానికి నియోజకవర్గ, రాష్ట్రం నలు మూలల నుంచి కాపు సోదరులందరూ, తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా మంగళగిరి నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవుల కేటాయింపులో ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేశారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా విన్నకోట శ్రీనివాసరావు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్గా శంకరశెట్టి పిచ్చయ్య, మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా తిరుమల శెట్టి మురళి లకు అవకాశం కల్పించడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. జనసేన పార్టీ మంగళగిరి యువజన విభాగం నాయకులు చిట్టెం అవినాష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం కాపుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయని కొనియాడారు. కాపు జేఏసీ నాయకులు తోట సాంబశివరావు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం కాపుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తోందని



పేర్కొన్నారు. కాపుల్లో మరింత ఐక్యతను పెంపొందించేందుకు వన సమారాధన వంటి కార్యక్రమాలను దోహద పడతాయని తెలిపారు.

**పలువురికి సత్కారం**

ఇటీవల నూతనంగా కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన విన్నకోట శ్రీనివాసరావును సమావేశంలో కాపు జేఏసీ నాయకులు శాలువా, పూల మాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సమావేశానికి హాజరైన నాయకులందరినీ ఘనంగా సన్మానించారు.

**ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ**

23న వడ్డేశ్వరంలో జరిగే కాపు వనభోజనం మహోత్సవ ఆహ్వాన పత్రికను ఈ సమావేశంలో కాపు జేఏసీ నాయకులు ఆవిష్కరించారు.కాపు జేఏసీ నాయకులు ఎర్రంశెట్టి రాము, చందు భావన్నారావణ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మరుగుదొడ్ల దినోత్సవం గోడ పత్రిక ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ::విజయ క్రిష్ణన్

## మరుగుదొడ్ల వినియోగంపై గ్రామీణ ప్రజలను చైతన్యపరచండి

**అనకాపల్లి (కలెక్టరేట్ ) లక్ష్యం ప్రతినిధి నవంబర్ 21 :**
గృహ, సామూహిక మరుగుదొడ్ల వినియోగంపై గ్రామీణ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని జిల్లా గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో అంతర్జాతీయ మరుగుదొడ్ల దినోత్సవ గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు అంతర్జాతీయ మరుగుదొడ్ల దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని గ్రామలలో నవంబర్ 19 నుండి డిసెంబర్ 10 తేదీ వరకు నిర్వహించాలన్నారు. గ్రామాలలో మరమత్తులకు గురైన వ్యక్తిగత గృహ మరియు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల (సి ఎస్ సి ) ల మరుగుదొడ్లు గూర్తించి వాటిని సత్వరమే వాడుకలోకి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు ప్రతి సంవత్సరం నవంబర్ 19న అంతర్జాతీయ మరుగుదొడ్ల దినోత్సవం జరుపుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమం లో జిల్లా గ్రామీణ కార్యనిర్వాహక ఇంజనీర్ జె అనిల్ కుమార్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ సావిత్రి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ధీరుల సౌరుషాలతో నిండిన పుడమి పల్నాడు








❖ నవ్య సమాజ స్థాపనే చాపకూడు సిద్ధాంతం..!
❖పాఠ్యాంశాల్లో పల్నాడు చరిత్ర పుటాలు ప్రస్ఫుటించాలి..!
❖సాంప్రదాయంగా సమనత్వం చాటేలా చాపకూడా ఘట్టం..!
❖ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ, ఎమ్మెల్యేలు చదలవాడ, జూలకంటి

**కారంపూడి : నవంబర్ 21 ( లక్ష్యం న్యూస్ )**
ధీరుల సౌరుషాలతో నిండిన పుడమి పల్నాడు అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసన సభ్యులు జీవి ఆంజనేయులు ఉద్ఘాటించారు. శుక్రవారం వీరుల మహోత్సవాలను పురస్కరించుకొని మూడవరోజు వీరుల దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన చాపకూడు కార్యక్రమానికి వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, జిల్లా ఎస్పీ కృష్ణారావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరిని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. వీరుల ఆలయంలో ఆనాడు పల్నాటి యుద్ధం వైభవాన్ని ప్రతిబింబించే ఆయుధ సంపదను చూపించి, దగ్గరుండి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కులాలకు, మతాలకు, వర్గ వైష్యమ్యాలకు అతీతంగా పల్నాటి బ్రహ్మానాయుడు ప్రవేశపెట్టిన శతాబ్దాల నాటి సాంప్రదాయ సిద్ధాంతమైన చాపకూడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు అందరితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ జీవి మాట్లాడుతూ.. ఆధునిక సామాజిక దృక్పథం ఉన్న మహోన్నతమైన వ్యక్తి అలనాటి పలనాటి మంత్రి బ్రహ్మానాయుడు అని కొనియాడారు. చాపకూడు సిద్ధాంతంతో సమానత్వాన్ని చాటి , భావి సమాజానికి ఆదర్శంగా నిలిచారన్నారు. అదే సాంప్రదాయాన్ని స్థానిక ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆచరిస్తున్నారు కాబట్టే.., మాచర్ల నియోజకవర్గం ఒక ప్రశాంతమైన వాతావరణంలో పయనిస్తుందని చెప్పారు. అమరావతి, పోలవరం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు పాటుపడుతున్నారని.., నదులు అనుసంధానంతో రాష్ట్రం ప్రగతి పథంలో పరుగులు పెడుతుందని జోష్యం చెప్పారు.

### నవ్య సమాజ స్థాపన చాపకూడు సిద్ధాంతం ఎమ్మెల్యే చదలవాడ

నవ్య సమాజ స్థాపన కోసం ఆనాడు పల్నాటి మంత్రి బ్రహ్మానాయుడు చాపకూడు సిద్ధాంతాన్ని సమాజానికి పరిచయం చేశారని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు ఉద్ఘాటించారు. కుల, మతాల మధ్య ఏర్పాటు చేసుకున్న గోడలను సమానత్వమననే ఆయుధంతో బద్దలుకొట్టి నవ్య సమాజ స్థాపనకు చాపకూడు సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టారన్నారు. పలనాడుకు పునర్వైభవం తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు.

### పాఠ్యపుస్తకాల్లో పలనాడు చరిత్ర ప్రస్ఫుటించాలి - ఎమ్మెల్యే జూలకంటి

11వ శతాబ్దం నాటి పల్నాటి చరిత్ర భావితరాలకు గుర్తుండేలా విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో పల్నాడు చరిత్ర ప్రస్ఫుటించేలా కూటమి ప్రభుత్వం కృషి చేయాలని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభ్యర్థించారు. మాచర్ల నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని చెప్పుకొచ్చారు. తాగు, సాగు నీటి ప్రాజెక్టులకు వేలకోట్లు వెచ్చించి, పల్నాడు ప్రాంతాన్ని ఆర్థిక ప్రగతి వైపు నడిపించేందుకు కూటమి ప్రభుత్వం బాటలు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఏడు దశాబ్దాల కల వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తి చేసి, లక్ష ఎకరాలకు పైగా సాగునీరు అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. ఈ బృహత్తర ప్రాజెక్టుకు త్వరలోనే శంకుస్థాపన జరుగుతుందని ఆయన చెప్పారు. అలానే జల్ జీవన్ మిషన్, మాచర్ల పట్టణం అమలు చేయనున్న అమృత్ స్కీంకు త్వరలోనే వాటికి శంకుస్థాపనలు జరుగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధికారులు, వీరాచారవంతులు, ప్రజలు పాల్గొన్నారు.

# గందరగోళానికి తావులేకుండా పారదర్శక రీతిలో రీ-సర్వే జరగాలి







● భూ సంబంధిత సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి
●అధికారులను ఆదేశించిన శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్ రఘురామ కృష్ణరాజు
●విశాఖపట్టణం కలెక్టరేట్లో రీ సర్వేపై సమీక్షించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన కమిటీ

**విశాఖపట్టణం,లక్ష్యం ప్రతినిధి నవంబర్ 21**
పదేపదే తలెత్తుతున్న భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా సమగ్ర ప్రణాళికతో కూడిన కార్యాచరణ రూపొందించాలని, క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ఆచరణలో పెట్టి అమలు చేయాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డులు, రెవెన్యూ శాఖ అధికారులను రాష్ట్ర శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్, డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణరాజు ఆదేశించారు. సభ్యులు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజులతో కలిసి శుక్రవారం విశాఖపట్టణం జిల్లాలో పర్యటించిన ఆయన కలెక్టరేట్ మీటింగు హాలులో అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సమగ్ర భూ రీసర్వే, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, రికార్డుల నిర్వహణ, సరిహద్దుల గుర్తింపు, అభ్యంతరాల స్వీకరణ, సమస్యల పరిష్కారంలో కలెక్టర్, జేసీ, ఆర్డీవో, తహశీల్దార్ ల పాత్ర, ప్రభుత్వ, ప్రయివేటు భూముల వర్గీకరణ, సర్వే ప్రక్రియలో తలెత్తుతున్న సమస్యలు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. సర్వే, రెవెన్యూ చట్టాల్లో తీసుకురావాల్సిన సవరణలు, జీవోల గురించి చర్చించారు. పలు అంశాలపై సమీక్షించిన క్రమంలో ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్ మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా చేపడుతున్న సమగ్ర భూ రీసర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, లోపాలు తలెత్తకుండా, గందరగోళం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రీ సర్వే చేయనున్న గ్రామాల్లో ముందుగా దండోరా వేయించాలని, గ్రామసభలు విధిగా నిర్వహించి ప్రక్రియను సజావుగా చేపట్టాలని సూచించారు. రైతుల సమక్షంలోనే ప్రక్రియ మొత్తంగా సాగాలని, అభ్యంతరాల స్వీకరణకు వీలుగా మొబైల్ మెజిస్ట్రేట్ బృందాలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అశాంతికి, గందరగోళానికి తావులేకుండా సర్వే ప్రక్రియ కొనసాగాల్సి ఉందని పేర్కొన్నారు. ఎక్కడైనా వివాదాలు తలెత్తిన క్రమంలో ఇరువర్గాల సమక్షంలోనే పరిష్కార చర్యలు చేపట్టాలని, అనివార్య కారణాల వల్ల ఒకవర్గం రాకపోతే.. వారికి మరొక అవకాశం ఇవ్వాలని, అప్పటికీ రాకపోతే సుమోటాగా తీసుకొని నిబంధనలను అనుసరించి అధికారులు తుది నిర్ణయం తీసుకోవచ్చని ఛైర్మన్ స్పష్టం చేశారు. భూమి వ్యత్యాసాలకు సంబంధించి రైతుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. రీసర్వే అయిన భూములకు ఆటో మ్యుటేషన్ జరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### అభ్యంతరాల పరిష్కారానికి రెండేళ్లు గడువు పెంచాల్సి ఉంది

రైతుల నుంచి వచ్చే అభ్యంతరాల పరిష్కారానికి తహశీల్దార్ స్థాయిలో ఉన్న ఏడాది కాలం పరిమితిని, మరొక ఏడాది పాటు అనగా రెండు సంవత్సరాలకు పెంచాల్సి ఉందని ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్ అభిప్రాయపడ్డారు. దీన్ని సీసీఎల్ఏ దృష్టికి తీసుకెళ్లి ఆచరణలో పెట్టేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. కమిటీ ప్రతిపాదించిన అంశాల్లో దీన్ని ప్రధానంగా పేర్కొని ప్రభుత్వానికి నివేదించాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రయివేటు భూముల వివాదాల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ను బాధ్యుడ్ని చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ రాలేదని అధికారులు ప్రస్తావించగా త్వరితగతిన ఆర్డర్ వచ్చేలా ఉన్నతాధికారులతో చర్చిస్తానని ఛైర్మన్ పేర్కొన్నారు. అనంతరం పలువురు ఫిర్యాదుదారుల నుంచి వినతులు స్వీకరించారు.సమావేశంలో భాగంగా రీసర్వేకు సంబంధించిన వివరాలను సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల విభాగం డైరెక్టర్ ఆర్. కూర్మనాథ్ కమిటీకి వివరించారు. ఇప్పటి వరకు 6,688 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని, అక్కడ సుమారు 7 లక్షల వరకు అభ్యంతరాలు వచ్చాయని, అందులో మూడు లక్షల వరకు సంక్లిష్టమైనవని, నాలుగు లక్షల వరకు పరిష్కరించడానికి వీలుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రెండు లక్ష్యల అభ్యంతరాలను పరిష్కరించామని, మిగిలిన రెండు లక్షల అభ్యంతరాలకు 2025 డిసెంబర్ 31లోగా పరిష్కారం చూపుతామని చెప్పారు. 4,400 ఫిర్యాదులు కోర్టుల పరిధిలో ఉన్నాయన్నారు. మూడో విడతలో భాగంగా 2,093 గ్రామాల్లో రీసర్వే 2025, జనవరి నుంచి మొదలు పెట్టామని చెప్పారు. మిగిలిన మరొక 2,790 గ్రామాల్లో కూడా రీసర్వేను పూర్తి చేస్తామని వివరించారు.

### జామాబందీ విధానాన్ని పునః ప్రవేశ పెట్టాలి : ఎమ్మెల్యే కొణతాల

రెవెన్యూ సంబంధిత సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండేలా, జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అధికారులంతా సంవత్సరంలో ఒకసారి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపేలా జామాబందీ విధానాన్ని పునః ప్రవేశ పెట్టాలని కమిటీ సభ్యుడు, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సూచించారు. భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకొనే విధంగా చట్టంలో సవరణ తీసుకురావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

### 22-ఏలో చేర్చిన జిరాయితీ భూములను జాబితా నుంచి తొలగించాలి : ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

రీ-సర్వే చేసిన సమయంలో కొన్నిచోట్ల జిరాయితీ భూములను 22-ఏ జాబితాలో చేర్చారని, వాటిని పునఃపరిశీలించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కమిటీ సభ్యుడు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సూచించారు. గంభీరంలోని సర్వే నెం.228-4లో మధుసూధన్ రాజు అనే వ్యక్తి కొనుగోలు చేసిన భూమిని తాజాగా ప్రభుత్వ భూమిగా పేర్కొన్నారని సోదాహరణంగా వివరించారు. పూర్వాపరాలను అధికారులకు తెలిపి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

### ఆర్.కార్డు కలిగిన లబ్ధిదారుల సమస్యకు పరిష్కారం చూపాలి : ఎమ్మెల్యే పల్లా

స్టీల్ ప్లాంట్ పరిధిలో ఆర్.కార్డు కలిగి ఎలాంటి ప్రయోజనాలు పొందలేకపోతున్నవారి సమస్యకు పరిష్కారం చూపాలని కమిటీ సభ్యుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. ఇప్పటికే మంజూరు చేసిన 472 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి గానీ, కంపెనీ నుంచి ఎలాంటి ప్రయోజనం అందలేదని ప్రస్తావించారు. అలాగే స్థానికంగా ఉన్న విమలా పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు, నిర్వహణ గురించి కూడా ప్రస్తావించారు. దీనిపై స్పందించిన కమిటీ ఛైర్మన్ పరిష్కారం కోసం కేంద్రమంత్రితో చర్చిద్దామని, తనతో పాటు డిసెంబర్ రెండో తేదీన ఢిల్లీ రావాలని గాజువాక ఎమ్మెల్యేను కోరారు. ఈ క్రమంలో పల్లా శ్రీనివాసరావు తన నియోజకవర్గం పరిధిలో ఉన్న పలు సమస్యలను కమిటీకి నివేదించారు. జెట్టీ నిర్మాణం సందిగ్ధంలో ఉండటం వల్ల స్థానిక మత్స్యకారులు ఇబ్బంది పడుతున్నారని, వారికి నగదు బదిలీ పథకాన్ని త్వరితగతిన అమలు చేయాలని విన్నవించారు. స్పందించిన జిల్లా కలెక్టర్.. స్థానిక డిప్యూటీ కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఏపీఐఐసీ పరిధిలో వేసిన లేఅవుట్, కూర్మన్నపాలెం బస్టాండ్ స్థలం గురించి, అపెరెల్ పార్కు, 22-ఏ జాబితాలో తొలగింపు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, వీఎంఆర్డీఏ పరిధిలోని పంచవటి స్థలాల సమస్యను ప్రస్తావించిన ఎమ్మెల్యే టీడీఆర్ బాండ్ల పరిశీలన, పరిష్కారం కోసం ప్రత్యేక కమిటీ వేయాల్సి ఉందని పేర్కొన్నారు.శాసన సభ డిప్యూటీ సెక్రటరీ రాజ్ కుమార్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల విభాగం డైరెక్టర్ ఆర్. కూర్మనాథ్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, విశాఖపట్టణం, భీమిలి ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాధుర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతమైన సమాజం పొరుగువారి హక్కుల ఉద్యమం




**మంగళగిరి నవంబర్ 21 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
పొరుగువారి హక్కుల ఉద్యమం ఆదర్శవంతమైన సమాజం కోసం ఈ నెల 21 నుండి 30వ తేదీ వరకు జమ ఆతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో పొరుగువారి హక్కుల ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు హఫీజ్ సయ్యద్ షౌకత్ చెప్పారు. మనదేశంలో శాంతిని పెంపొందిస్తూ నిస్వార్థమైన నిలయంగా ఈ దేశాన్ని నెలకొల్పాలన్న ఆశయంతో దేశవ్యాప్తంగా శాంతిఉద్యమాన్ని చేపట్టామని చెప్పారు. మంగళగిరి పట్టణంలోని జమ ఆతే ఇస్లామీ హింద్ పట్టణ కార్యాలయంలో పొరుగు వారి హక్కుల ఉద్యమం పోస్టర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి జమ అతే ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు హఫీజ్ సయ్యద్ షౌకత్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈనెల 21 నుండి 30వ తేదీ వరకు దేశవ్యాప్తంగా పొరుగు వారి హక్కుల ఉద్యమం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని చెప్పారు ఆదర్శవంతమైన పొరుగువారు ఆదర్శవంతమైన సమాజం కోసం పది రోజులు ప్రజల వద్దకు వెళ్లి . మంచి సమాజం కోసం ప్రతి ఒక్కరు మంచిని పెంపొందించడం ఎలా అనే అంశంపై పవిత్ర ఖురాన్లో సూచించిన విధానాన్ని ప్రజలకు తెలియజేస్తామన్నారు. మన చుట్టుపక్కల ఉన్నవారితో ప్రేమను పంచుతూ ఆకలితో ఆపదలో ఉన్న వారిని సహాయం చేసే మనస్తత్వం ఉన్నవారే ముస్లిం అని చెప్పారు , ఎదుటివారిని ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించేవారు ఆ దేవుని విశ్వాసే కాదన్నారు . మన ఇంట్లో పండగ వాతావరణం నెలకొన్నప్పుడు ముందుగా పక్కవారి ఆకలని తీర్చాలని పవిత్ర ఖురాన్ ముస్లింలకు బోధిస్తుందని చెప్పారు. ఈ ఉద్యమంలో ప్రతి ఒక్క ముస్లిలు ప్రేమ అనురాగాలను పంచుతూ స్నేహ వాతావరణాన్ని నెలకొల్పటం ద్వారా దేశంలోశాంతి నెలకొంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ మంగళగిరి అధ్యక్షులు అబ్దుల్ అజీం, ఉపాధ్యక్షులు నిజాముద్దీన్ ,ఉద్యమ కన్వీనర్ ఏ షరీఫ్, ఎస్ డి రషీద్, జాకీర్ హుస్సేన్ ,అబ్దుల్ గని ,ముజ్బుర్ ,అబ్దుల్ రషీద్, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ పోటీల్లో 'సెయింట్ ఆన్స్' ప్రతిభ
## విజేతలను అభినందించిన ప్రిన్సిపల్ సిస్టర్ సుజాత




**మాచర్ల, నవంబర్ 21 లక్ష్యం న్యూస్**
రోటరీ క్లబ్ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో స్థానిక సెయింట్ ఆన్స్ (St. Ann`s) ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ తుమ్మ సుజాత తెలిపారు. విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా వ్యాసరచన, డిబేట్, క్విజ్ వంటి పోటీల్లోనూ రాణించి బహుమతులు సాధించడం అభినందనీయమన్నారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు పుణ్యమూర్తి క్రాంతి, జాన్సన్‌లను శుక్రవారం పాఠశాలలో ప్రిన్సిపల్, పి ఈ టి కుమార్ ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం





**కారంపూడి : నవంబర్ 21 ( లక్ష్యం న్యూస్ )**
క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తనయుడు, టిడిపి యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి స్పష్టం చేశారు. వీరుల మహోత్సవం పర్వదినాలను పురస్కరించుకుని మూడవరోజు శుక్రవారం స్థానిక గురుకుల పాఠశాలలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. కమిటీ సభ్యులను అభినందించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం శ్రీ వీర్ల అంకమ్మ తల్లి, శ్రీ చెన్నకేశవస్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శనివారం 22-11-2025

## నేషనల్ ఇంట్రిగ్రేషన్ క్యాంప్ కు టి జె పి ఎస్ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్ ఎంపిక




**గుంటూరు నవంబర్ 21(లక్ష్యం న్యూస్)::**
స్థానిక టి జె పి ఎస్ కళాశాల లో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కె నరేష్ జాతీయ సేవా పథకం వాలంటీర్ నేషనల్ ఇంటిగ్రెషన్ క్యాంప్ కి ఎంపికయ్యాడని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. డిసెంబర్ 9 వ తేది నుండి 18 వ తేది వరకు హిమాచల్ ప్రదేశ్ లో శిక్షణ ఉంటుందని చెప్పారు. వాలంటీర్ కె నరేష్ ని కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ శ్రీ కె వి బ్రహ్మం గారు అభినందనలు తెలియచేశారు. చదువుతో పాటు జాతీయ సేవా పథకం వాలంటీర్ గా రానిస్తున్న నరేష్ తోటి విద్యార్థులకి ఆదర్శం గా నిలుస్తాడని, అంతే కాకుండా శిక్షణ లో ఉత్తంగా రాణించి కళాశాల, యూనివర్సిటీ, ఆంధ్రప్రదేశ్ కి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని చెప్పారు.జాతీయ సేవా పథకం గుంటూరు జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్, కళాశాల జాతీయ సేవాపథకం కార్యక్రమనిర్వహణ అధికారిని శ్రీమతి ఆర్ జయ శైలజ ఇతర అధ్యాపకులు నరేష్ కు అభినందనలు తెలియచేశారు

## విజ్ఞాన్స్ వర్సిటీని సందర్శించిన అమెరికా బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్సిటీ బృందం




**బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ రోడ్నే కే.రోజర్స్ మరియు ఇతర ప్రతినిధులతో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు**

**గుంటూరు నవంబర్ 21(లక్ష్యం న్యూస్)::**
యూఎస్ఏ%-%ఓహియోలోని బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్సిటీ (బీజీఎస్‌యూ) ప్రతినిధుల బృందం శుక్రవారం చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీని సందర్శించినట్టు వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్ తెలిపారు. బీజీఎస్‌యూ ప్రెసిడెంట్ డాక్టర్ రోడ్నే కే. రోజర్స్, అడ్వకేట్ డాక్టర్ సాండ్రా బీ. ఎర్లే, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి క్రోవి, అకడమిక్ అఫైర్స్ వైస్ ప్రొవోస్ట్ డాక్టర్ రోడ్నే కే. రోజర్స్, కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ %-% ఇన్నోవేషన్ డీన్ డాక్టర్ వేల్ మోక్తర్ తదితరులకు వర్సిటీ తరఫున ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ మాట్లాడుతూ విజ్ఞాన్స్%-% బీజీఎస్‌యూ మధ్య ఉన్న అవగాహన ఒప్పందం కేవలం విద్యార్థి మార్పిడికి మాత్రమే కాకుండా అంతర్జాతీయ విద్యా%-%పరిశోధనా సహకారం అని తెలిపారు. రెండు యూనివర్సిటీల అధ్యాపకులు ఒకరికొకరు వర్సిటీల్లో తాత్కాలికంగా బోధించే అవకాశం ఉంటుందన్నారు. బోధనా నాణ్యత పెరగడం, గ్లోబల్ టీచింగ్ ఎక్స్‌పోషర్, నూతన సిలబస్ రూపకల్పనకు సహకారం లభిస్తాయని తెలిపారు. విజ్ఞాన్స్ మరియు బీజీఎస్‌యూ పరిశోధకులు కలిసి అంతర్జాతీయ స్థాయి పరిశోధన పత్రాలు ప్రచురించేందుకు, పేటెంట్ల కోసం సంయుక్తంగా దరఖాస్తులు చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. రెండు వర్సిటీల మధ్య సంయుక్త ఇన్నోవేషన్ సెంటర్లు, ల్యాబ్‌లు, శిక్షణా కార్యక్రమాలు చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. విజ్ఞాన్స్ అధ్యాపకులకు బీజీఎస్‌యూలో సబాటికల్ రీసెర్చ్ అవకాశాలు, బీజీఎస్‌యూ విద్యార్థులు విజ్ఞాన్స్‌లో సెమిస్టర్ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్, విజ్ఞాన్స్ విద్యార్థులు అమెరికాలో సమ్మర్ రీసెర్చ్ ఇంటర్న్‌షిప్‌లు, స్టార్టప్ ఐడియాలను బీజీఎస్‌యూ ల్యాబ్‌లలో టెస్ట్ చేసుకునే ప్రత్యేక సౌకర్యం, రెండు వర్సిటీల మధ్య ఇన్నోవేషన్, ఎంట్రప్రెన్యూర్షిప్, బిజినెస్ ఇంక్యుబేషన్ లో సంయుక్తంగా ప్రోగ్రామ్‌లు నిర్వహిస్తామన్నారు. విమానయాన రంగానికి గ్లోబల్ ప్రమాణాలతో కూడిన మేనేజ్మెంట్ కోర్సులను సంయుక్తంగా రూపొందిస్తామని చెప్పారు. డ్రోన్ మాన్యుఫాక్చరింగ్, వ్యవసాయం%-%సర్వేయింగ్, డిఫెన్స్ అప్లికేషన్లపై రీసెర్చ్ ల్యాబ్‌లను కలిసి అభివృద్ధి చేయనున్నట్టు వెల్లడించారు. స్మార్ట్ సిటీస్, స్మార్ట్ అగ్రి, స్మార్ట్ ఇండస్ట్రీస్‌కు అవసరమైన ఐవోటీ ఆధారిత ప్రాజెక్ట్‌లు రూపొందించనున్నట్టు తెలిపారు. చిప్ డిజైన్, సెమికండక్టర్ టెక్నాలజీల్లో సంయుక్త పరిశోధనలు నిర్వహించి విద్యార్థులకు హ్యాండ్స్%-%ఆన్ ట్రైనింగ్ అందించనున్నట్టు చెప్పారు. వ్యవసాయ రంగంలో డ్రోన్లు, ఐవోటీ సెన్సర్లు, స్మార్ట్ ఇరిగేషన్ వంటి టెక్నాలజీల అభివృద్ధిపై రెండు వర్సిటీలు కలిసి పనిచేయనున్నట్టు వివరించారు.

**బీజీఎస్‌యూ ప్రెసిడెంట్ డాక్టర్ రోడ్నే కే. రౌజర్స్ మాట్లాడుతూ:**
"విజ్ఞాన్స్ యూనివర్సిటీతో మా భాగస్వామ్యం కేవలం విద్యా మార్పిడికే పరిమితం కాదు. రాబోయే టెక్నాలజీ ప్రపంచానికి భారత%-%అమెరికా విద్యార్థులను సిద్ధం చేసే సమగ్ర అకడమిక్ మిషన్ ఇది." అని అన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, డీన్లు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్::: విజయ క్రిష్ణన్

### ఉద్యోగుల గ్రీవెన్స్ 13 అర్జీలు

**అనకాపల్లి (కలెక్టరేట్), లక్ష్యం ప్రతినిధి నవంబర్ 21:**
లక్ష్యం ప్రతినిధిప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ జిల్లాలో వివిధ మండలల నుండి వచ్చిన ప్రభుత్వ ఉద్యోగుల నుండి అర్జీలు స్వీకరించారు. ఉద్యోగుల సమస్యల పరిస్కారం నిమిత్తం ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమానికి పలువురు ఉద్యోగులు హాజరై వారి వ్యక్తిగత సమస్యలను తెలియజేస్తూ పరిష్కారం నిమిత్తం అర్జీలు అందజేసారు. ప్రతి ఒక్కరి సమస్యను జిల్లా కలెక్టర్ అడిగి



తెలుసుకున్నారు. న్యాయమైన, పరిష్కరించుటకు అవకాశం గల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారుల ను ఆదేశించారు. ఈ ప్రత్యేక గ్రీవెన్స్ లో పంచాయతీ రాజ్ శాఖ వి -9, రెవిన్యూ శాఖ వి -3, మొత్తం 13 మంది ఉద్యోగులు వారి సమస్యలపై కలెక్టర్ కు అర్జీలు



అందజేశారు.ఈ కార్యక్రమంలో పిజిఆర్ఎస్ సమన్వయ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.సుబ్బలక్ష్మి, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి విజయ్ కుమార్, పిజిఆర్ఎస్ సెల్ పర్యవేక్షకుడు సురేష్ నాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దొంగలను అరెస్ట్ చేసిన నరసరావు పేట I వ పట్టణ పోలీసులు

- **నరసరావు పేట నందు వరుసగా జరుగుతున్న దొంగతనాల పై దర్యాప్తు చేపట్టిన పోలీసులు**
- **నలుగురు దొంగలు ఈ నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించి, వారిని అరెస్ట్ చేశారు.**



**నరసరావుపేట నవంబర్ 21 (లక్ష్యం న్యూస్)::**
జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో దొంగల అరెస్ట్ వివరాలను వెల్లడించిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ మాట్లాడుతూ బేల్దారు పని చేస్తూ తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి దొంగతనాలు చేస్తూ ఎవరికి అనుమానం రాకుండా వ్యవహరించేవారు. పోలీసులు వీరి వద్ద నుండి 610 గ్రాముల బంగారం మరియు వెండి వస్తువులు, ల్యాప్ టాప్ లు - 2,గడియారాలు - 5, దొంగ సొమ్ముతో కొనుగోలు చేసిన AP 07 TC 7037ఆటో, నేరాలకు ఉపయోగించిన AP 39HU 8218 మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. దొంగలు పగలు రెక్కీ, రాత్రిళ్లు దోపిడీ చేసే పద్ధతిని అనుసరించేవారు దొంగతనాల ద్వారా సంపాదించిన సొమ్మును జల్సాలకు మరియు వ్యక్తిగత అవసరాలకు వినియోగించేవారని విచారణలో తేలింది.నరసరావుపేట 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్ & బి ఆఫీసు వద్ద, ప్రకాష్ నగర్ నందు డాబా ఇంట్లో నివాసం ఉంటున్న గడిపూడి సుబ్బారావు మరియు అతని భార్య ది.04/11/2025 వ తేదీన ఇంటికి తాళాలు వేసి వారి పెద్ద కూతురు ఇంటికి రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి వెళ్లి ది.09/11/2025 వ తేదీ మధ్యాహ్నం 12.30 నిమిషాలకు తిరిగి వచ్చేసరికి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి వేసిన తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఇనుప బీరువా, చెక్క బీరువా పగలగొట్టి బంగారు నగలు దొంగలించుకుని పోయినారు. ఈ మేరకు నరసరావు పేట 1వ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు నమోదు అయింది.నరసరావుపేట ఇంచార్జి డీఎస్పీ హనుమంతరావు పర్యవేక్షణలో నరసరావుపేట 1వ పట్టణ సీఐ ఫిరోజ్ ఆధ్వర్యంలో ఎస్సై పి. వంశీకృష్ణ మరియు సిబ్బంది దర్యాప్తు ప్రారంభించారు.సీసీ కెమెరా దృశ్యాలు మరియు ఇతర సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితులు అయిన




పేరేచర్ల వంశి, బండారు బాలయ్య, వేముల తిరుపతిరావు, మీసాల రాజేష్ అను వారిని గుర్తించి ది.20/11/2025 వ తేదీన రాత్రి 9 గంటలకు నరసరావుపేట పట్టణంలోని బ్లైండ్ స్కూల్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు ఈ దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకోవడంతో పాటు, గతంలో 1.నరసరావుపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో (Cr.No:59/2025) పాతూరు లో, 2. నరసరావుపేట రూరల్ పరిధిలో (Cr.No:88/2025) మహాలక్ష్మి నగర్ నందు, 3.నరసరావుపేట రూరల్ పరిధిలో (Cr.No:245/2025) శిశు మందిర్ వెనుక నందు 4.వినుకొండ PS పరిధిలో (Cr.No:162/2025) సిద్ధార్థ నగర్ నందు 5.వినుకొండ PS పరిధిలో (Cr.No:209/2025) 6. నరసరావుపేట 1వ పట్టణ పరిధిలో (Cr.No:209/2025) ప్రకాష్ నగర్ నందు దొంగతనాలు చేసినట్లు అంగీకరించారు.పట్టుకున్న విధానం




నరసరావు పేట పట్టణం లోని సీసీ కెమెరా ఫుటేజ్‌ల ద్వారా పోలీసులు నిందితుడిని, అతను ఉపయోగించిన బైక్‌ను గుర్తించి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. దొంగిలించిన బంగారం, విలువైన వస్తువులను మరియు నేరానికి ఉపయోగించిన బైక్ ను, చోరీ సొత్తుతో కొనుగోలు చేసిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఈ దర్యాప్తులో దిశానిర్దేశం చేసిన నరసరావుపేట ఇంచార్జి ఎస్డిపిఓ ఎం.హనుమంత రావు ,పర్యవేక్షణ చేసిన నరసరావుపేట ఒకటో పట్టణ సీఐ ఎస్.కె టి.ఫిరోజ్, మరియు నిందితుడిని అరెస్ట్ చేయడంలో కీలక పాత్ర పోషించిన ఎస్సై పి.వంశీకృష్ణ, ఏఎస్సై యం. శ్రీనివాసరావు,PC పి సి లు సి హెచ్.వీరాంజనేయులు, బి. మురళీకృష్ణ, కె. తిరుపతిరావు, యస్.పాండురంగారావు, పి.కోటేశ్వరరావు, పి. దుర్గయ్య మరియు ఐటీ కోర్ బి.శ్రీనివాసరావు, యస్.వెంకటకృష్ణ, క్లూస్ టీం సిబ్బందిని అభినందించారు.

## నరసరావుపేటలో జర్నలిస్టులకు హెల్త్ కార్డుల పంపిణీ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు










**నరసరావుపేట నవంబర్ 21 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (IMA) భవనంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (APUWJ) ఆధ్వర్యంలో, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో జర్నలిస్టులకు రాయితీలు కల్పించే హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శు క్లా లు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ "జర్నలిస్టులు నిజమైన ప్రజాసేవకులు. వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య సమస్యల్లో అండగా నిలిచేందుకు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపీ, పరీక్షలు, మందులపై రాయితీలు కల్పిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రశంసనీయం" అని కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి కూటమి నాయకులు APUWJ రాష్ట్ర నాయకులు, స్థానిక IMA డాక్టర్లు, పలువురు జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి పంటలు పురుగుమందులు డ్రోన్ ద్వారా పిచికారి చేయుటపై రైతులకు అవగాహన..



**రేపల్లె నవంబర్ 21 (లక్ష్యం న్యూస్):.**
రేపల్లె మండలం అరవపల్లి చాట్రగడ్డ గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి పంటలో పురుగుమందులు డ్రోన్ ద్వారా పిచికారి చేయుట గురించి అవగాహన కార్యక్రమం ప్రదర్శన ( నిర్వహించడం జరిగింది. అరవపల్లి గ్రామంలో డ్రోన్ ద్వారా పురుగుమందులు పిచికారి పైన ప్రదర్శన నిర్వహించడం జరిగింది వాటి ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాల్లో స్ప్రే చేయడం వల్ల సమయం ఆదాముతుందని నూతన టెక్నాలజీ ద్వారా రైతులకు సమయం పెట్టుబడి తగ్గడం ద్వారా ఉపయోగపడుతుందని తెలిపారు అలాగే నానో యూరియా నానో డీఏపీ వలన రైతులకు సాగు ఖర్చు తగ్గి అధిక ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సేవా కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మణ్ సాయి, బిందు వ్యవసాయ విస్తరణ అధికారి సుమంత్ గ్రామ రైతులు నాయకులు పాల్గొన్నారు

## పర్యాటకులకు గుడ్‌న్యూస్..

### కృష్ణా నదిపై సాగర్ నుంచి శ్రీశైలం టూర్ ప్యాకేజీ ప్రారంభం

**పిడుగురాళ్ల నవంబర్ 21 (లక్ష్యం న్యూస్)::**
నల్లమల అటవీ ప్రాంత శోభను, కృష్ణా నది వైభవాన్ని ఒకేసారి ఆస్వాదించే ఈ సుందర యాత్ర ప్రతి సంవత్సరం వేలాది మంది పర్యాటకులను ఆకర్షిస్తుంటుంది.నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం వరకు సాగరజలాల్లో సాగే ప్రముఖ లాంచీ సేవలు మళ్లీ పునఃప్రారంభం కానున్నాయి. నవంబర్ 22వ తేదీ శనివారం నుండి ఈ ప్రయాణ సేవలను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ వెల్లడించింది. నల్లమల అటవీ ప్రాంత శోభను, కృష్ణా నది వైభవాన్ని ఒకేసారి ఆస్వాదించే ఈ సుందర యాత్ర ప్రతి సంవత్సరం వేలాది మంది పర్యాటకులను ఆకర్షిస్తుంటుంది.అధికారులు తెలియజేసిన వివరాల ప్రకారం, నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం వరకూ వన్‌వే టికెట్ ధర పెద్దలకు రూ.2,000, పిల్లలకు (5%-%10 సంవత్సరాలు) రూ.1,600గా నిర్ణయించారు. అయితే వెళ్లి మరుసటి రోజు అదే లాంచీలో తిరిగి రావాలనుకునే ప్రయాణికుల కోసం రిటర్న్ ప్యాకేజీ పెద్దలకు రూ.3,250, పిల్లలకు రూ.2,600లుగా నిర్ణయించారు. ప్రయాణంలో మధ్యాహ్న భోజనం లాంచీలోనే అందించబడుతుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ లాంచీ ప్రయాణంలో పర్యాటకులు నందికొండ, ఏలేశ్వరం,



సలేశ్వరం, తూర్పుకనుమలు వంటి ప్రాంతాల గుండా ప్రయాణిస్తారు. నల్లమల అటవీ సౌందర్యం, నది ఒడ్డు పర్వతాల దృశ్యాలు, అడవుల నిశ్శబ్ధత ఇవన్నీ కలిసి ప్రయాణికులకు ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తాయి. సుమారు 110 కిలోమీటర్ల దూరం ఈ లాంచీ ఐదు నుంచి ఆరు గంటలపాటు సాగుతుంది.శనివారం ఉదయం 10:30కి సాగర్ నుంచి బయలుదేరే లాంచీ సాయంత్రం 4:30 గంటల సమయంలో పాతాళగంగ ప్రాంతానికి చేరుతుంది. అక్కడ రాత్రి బస చేసి, మరుసటి రోజు పర్యాటకులు శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకునే అవకాశాన్ని పొందుతారు. అయితే శ్రీశైలంలోని గదులు, లోకల్ ట్రాన్స్‌పోర్ట్ వంటి అంశాలు ప్యాకేజీలో ఉండవు, వాటికి ప్రయాణికులే ఖర్చు భరించాల్సి ఉంటుంది.ప్రతి శనివారం ఈ సర్వీసు డిమాండ్ ఆధారంగా నడిపించబడుతుందని పర్యాటక శాఖ స్పష్టం చేసింది. వర్కింగ్ డేస్‌లో (సోమవారం%-%శుక్రవారం) 100 మందికి పైగా బుల్క్ బుకింగ్స్ ఉంటే ప్రత్యేక లాంచీ ప్రయాణం ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు.మళ్లీ ప్రారంభమవుతున్న ఈ లాంచీ సర్వీసుల వల్ల పర్యాటక రంగానికి కొత్త ఊపిరి వస్తుందని అధికారులు భావిస్తున్నారు. ప్రకృతి ఒడిలో విశేష అనుభూతిని అందించే ఈ ప్రయాణం రాబోయే నెలల్లో భారీగా ఆకర్షణీయంగా మారే అవకాశాలు ఉన్నాయి.